

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 21 ఆగస్టు 2024 | 13 పేజీలు


ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని

# సకాలంలో పూర్తిచేయాలి

- 3 నెలలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి
- రాబోయే 5 రోజుల పాటు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- పెండింగ్ ధరణి దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి చేయాలి
- నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై వర్క్ షాప్ నిర్వహణ
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రెవెన్యూ మంత్రి

సూర్య కరీంనగర్ ప్రతినిధి






# శాంతి భద్రతలే లక్ష్యం



- త్వరలో సిబ్బంది కొరతను అధిగమిస్తాం
- తెలంగాణలో మావోయిస్టులు లేరు
- గంజాయి, డ్రగ్స్,సరఫరా పై డేగ కన్ను
- ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- సైబర్ నేరాల పట్ల తస్మాత్ జాగ్రత్త
- తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్
- కరీంనగర్, సిరిసిల్ల , జగిత్యాల జిల్లాల పోలీస్ అధికారులతో 'డిజిపి ' రివ్యూ మీటింగ్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలు క్షేమమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ వ్యవస్థ ముందుకు సాగుతుందని రాష్ట్ర డిజిపి జితేందర్ అన్నారు. కరీంనగర్ కమిషనరేట్‌కు మంగళవారం రాష్ట్ర డీజీపీ డా. జితేందర్ వచ్చారు. కరీంనగర్, సిరిసిల్ల ,జగిత్యాల పోలీస్ అధికారులతో డిజిపి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపీ (మిగతా 2లో)




కరీంనగర్ మున్సిపల్ కమీషనర్‌గా

## ఛాహాత్ భాజ్‌పయ్



సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ మున్సిపల్ కొత్త కమిషనర్‌గా 2019 బ్యాచ్‌కు చెందిన చాహత్ భాజ్ పయ్‌ని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నియమించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారు.

## రంగులు దిద్దుకుంటున్న గణనాథులు..



త్వరలో రానున్న వినాయక చవితి సందర్భంగా వివిధ రూపాల్లో గణనాథులు రూపొందుతున్నాయి. వీటి రూపకల్పనలో కార్మికులు పనిచేస్తు...రంగులను అద్దుతున్నారు.

- మాటూరి రంజిత్...సూర్య ఫోటో గ్రాఫర్ కరీంనగర్..





కరీంనగర్ పార్లమెంట్‌ను పూర్తిస్థాయిలో

# అభివృద్ధి చేయడమే నా లక్ష్యం



- నన్ను గెలిపించిన ప్రజలకు మేలు చేయడమే నా లక్ష్యం
- అధికారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కళ్లు
- అర్హులకే కేంద్ర పథకాలు అందేలా చూడండి
- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకండి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

'కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉన్నా. నన్ను గెలిపించి ఈ స్థాయికి తీసుకొచ్చిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు పూర్తి స్థాయిలో మేలు చేయడమే నా లక్ష్యం. అందుకోసం నేను కసితో పనిచేస్తున్నా. మీ శాఖ తరపున కేంద్రం నుండి కరీంనగర్‌కు ఏ ప్రాజెక్టు తీసుకురావచ్చు. ఏం చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందనే అంశాలపై కచ్చితంగా ప్రతిపాదనలు రూపొందించండి. కేంద్రంలోని ఆయా శాఖల మంత్రులతో (మిగతా 2లో)



# ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని సకాలంలో పూర్తిచేయాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని కట్టుదిట్టంగా సకాలంలో పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.మంగళవారం ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సిఎస్ శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఎల్.ఆర్.ఎస్, భారీ వర్షాలు, ధరణి, ఆర్.ఓ.ఆర్. చట్టం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. కు సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. సిబ్బంది కొరత ఉన్నచోట అవసరమైతే తాత్కాలిక ప్రాతిపదికన అదనపు సిబ్బందిని నియమించుకొని పనులు పూర్తిచేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులలో అవసరమైన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలను సేకరించాలని, జిల్లాలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి వారు వివరాలు సేకరించి యాప్ లో నమోదు చేసేలా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సర్వే నెంబర్ల వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ 3 నెలలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడలద్దని అధికారులకు సూచించారు. రాబోయే ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, నీటి వనరుల నిర్వహణ సమర్ధవంతంగా ఉండాలని అన్నారు. ధరణి పోర్టల్ లో పెండింగ్ ఉన్న దరఖాస్తుల స్క్రుటిని పూర్తి చేసి పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులకు సదరు కారణాలు తెలియజేయాలని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు ప్రతిపాదించిందని, దీని పై జిల్లా లలో ఆగస్టు 23, 24వ తేదీలలో వర్క్ షాప్ నిర్వహించి, ముసాయిదా బిల్లులో చేయాల్సిన మార్పులు, మెరుగైన సూచనలు ఏవైనా ఉంటే ఫీడ్ బ్యాక్ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి అందజేయాలని మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

మాట్లాడి తీసుకొచ్చే బాధ్యత నాది. దయచేసి మీరంతా సహకరించండి." కరీంనగర్ జిల్లాలోని వివిధ శాఖాధిపతులతో జరిగిన ఇంటరాక్షన్ సమావేశంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి బండి సంజయ్ కరీంనగర్ కలెక్టరేట్ కు విచ్చేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిసహా పలువురు అధికారులు బండి సంజయ్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ శాఖధిపతులతో ఏర్పాటు చేసిన ఇంటరాక్షన్ సమావేశానికి బండి సంజయ్ హాజరయ్యారు. శాఖల వారీగా కేంద్ర ప్రభుత్వ అందిస్తున్న భాగస్వామ్యం, నిధులు వివరాలతోపాటు కేంద్ర పథకాల అమలు తీరుపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలు, స్మార్ట్ సిటీ వ్యవసాయం, పౌర సరఫరాలుబీ మహిళ, శిశు సంక్షేమంబీ వైద్య, ఆరోగ్యంబీ గ్రామీణ నీటి సరఫరా తదితర విభాగాల్లో కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్, రూరల్), ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం–కిసాన్), ప్రధానమంత్రి ఉజ్వల యోజన, జీఎం–జీకేఏవై, పోషణ్ అభియాన్, ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకల అములు పైన సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను మంత్రికి తెలియజేయగా, ఆయా శాఖల జిల్లాస్థాయి అధికారులు గణాంకాలతో సహా వాటి ప్రగతిని వివరించారు.ముఖ్యంగా పీఎం స్వనిధి, నేషనల్ హెల్త్ మిషన్, స్మార్ట్ సిటీ, పోషణ్ అభియాన్, మధ్యాహ్నం భోజనం, పౌరసర ఫరాలు, ఆయిల్ ఫాం, రోడ్ల నిర్మాణంపై పురోగతి వివరాలను కేంద్ర మంత్రి అధికారులను వివరించారు. ఆయా పథకాలు, అభివృద్ధి పనుల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, కేంద్రం నుండి అందాల్సిన సహకారంపైనా అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. వివిధ శాఖాధి కారులను కలిసేందుకు ఇంటరాక్షన్ సమావేశం నిర్వహించాం. డైనమిక్ కలెక్టర్ ఉన్నారు. అధికారులు కూడా ఉత్సాహంగా పనిచేస్తున్నారు. అందరి సహకారంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్నదే మా లక్ష్యం. అందులో భాగంగా శాఖల వారీగా ప్రణాళికలు అందించాలని కోరాం. వచ్చేసారి శాఖల వారీగా సమీక్ష జరుపుతున్నా అని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులకు రెండు కళ్లులాంటివి. రాష్ట్ర ప్రథకాలే కాదు.. కేంద్ర పథకాల అమలుపైనా ప్రదానంగా పోకస్ పెట్టండి. అప్పుడే రాష్ట్రం సమగ్రాభివృద్ధి జరుగుతుంది. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలనే కసితో పనిచేస్తున్నా. మీ మీ శాఖల తరపున ఏం చేస్తే ప్రజలకు మేలు జరుగుతుంది? ఏ ప్రాజెక్టు తీసుకొస్తే అభివృద్ధి జరుగుతుందనే వివరాలపై ప్రణాళికలు రూపొందించండి. వాటిని కేంద్రంలోని ఆయా శాఖల మంత్రుల దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకొస్తా.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తా. దయచేసి మీరంతా పూర్తిగా సహకరించాలని కోరుతున్నా."అని పేర్కొన్నారు. కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు కొత్త రైల్వే లేన్ ఏర్పాటు కోసం ప్రయత్నిస్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు. ఇప్పటికే సర్వే కూడా పూర్తయియందన్నారు. అట్లాగే ప్రసాద్ పథకం లో వేములవాడ, కొండగట్టు దేవాలయలను చేర్చడానికి అన్ని చర్యలు తీసుకొంటామని అన్నారు. కరీంనగర్ నుండి జగిత్యాల వరకు రోడ్డు విస్తరణ పనులను త్వరగా ప్రారంబి ంచాలని కోరారు. తీగలగుట్టపల్లి ఆర్వోబీ పనుల్లో జాప్యం జరుగుతుందని, దీనివల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతోందని పేర్కొన్న మంత్రి త్వరితగతిన పనులయ్యేలా చూడాలని ఆదేశిం చారు. గత ప్రభుత్వం కేంద్రానికి సహకరిం చలేదని, ప్రతిపక్ష పార్టీల ఎంపీలతో అధికారులు మాట్లాడే పరిస్థితి కూడా లేదన్నారు. ఇప్పుడు పరిస్థితి మారిందని, అందరం కలిసికట్టుగా పనిచేసి కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధి చేసుకుందామన్నారు. కేంద్రం తెలంగాణకు ఇచ్చిన సీఆర్ఐఎఫ్ నిధుల్లో అత్యధికంగా కరీంనగర్ పార్లమెంట్ కే తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రసంగం చివర్లో కేంద్ర మంత్రి మాట్లాడుతూ 'నావల్ల మీకు ఏ ఇబ్బంది రానివ్వను. కేంద్ర పథకాలను పూర్తిస్థాయిలో అర్హులకే అందించేలా చూడండి. ఈ విషయంలో మీకు ఏ ఇబ్బంది వచ్చినా మీకు అండగా ఉంటా. మీపై ఒత్తిళ్లు రాకుండా నేను




కాపాడుకుంటా. దయచేసి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని సమగ్రాభివృద్ధి చేసేందుకు పూర్తిగా సహకరి ంచండి. జిల్లా అబివృద్ధి కోసం కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొచ్చేందకు ప్రయత్నిస్తా" అని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా పేద ప్రజల కోసం అనేక సం క్షేమ పథ కాలను అమలు చేస్తోందన్నారు. వీటిపై చాలా మందికి అవగాహన లేకపోవడంతో లబ్ధి చేకూరడం లేదని అన్నారు.ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, ఎవరు వీటికి అర్హులు అనే పూర్తి సమాచారాన్ని అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు వివరించి,వారు లబ్ది పొందేవిధంగా చూడాలి అన్నారు ఇప్పటికే లబ్ధి పొందిన వారి నుంచి కొన్ని సూచనలు, సలహాలు సేకరిం చడంతోపాటు ఈ సంక్షేమ పథకాల గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో అడిగి తెలు సుకోవాలన్నారు. . అర్హత ఉన్న ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాల లబ్ధి పొందకుండా మిగిలి పోకూడదనే గొప్ప లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు . కార్యక్రమంలో ప్రజలను పెద్ద ఎత్తున భాగ స్వామ్యం చేయాలన్నారు. పథకాల అవగాహనా కోసం సంబంధిత అధి కారులు ప్రత్యేకంగా ఒక అధికారిని నియమిం చుకోవాలి అని సూచించారు. జిల్లా ప్రగతి లో అనేక అవార్డు లు వచ్చాయి అని ఈ అవార్డ్స్ అధికారుల కృషి వాళ్ళ నే సాధ్యం ఐయ్యింది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అములుకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలి అని, పథకాల అమలు లో ప్రభుత్వ మార్గ దర్శకాలు తప్పకుండ పాటించాలని అన్నారు. ప్రసాద్ పథకం లో వేములవాడ, కొండగట్టు దేవాలయలను చేర్చడానికి అన్ని చర్యలు తీసుకొంటామని అన్నారు.తాను అధికారులకు సంపూర్ణ సహకారం అందిస్తానని అధికారులు కుడా కష్టించి పని చేసి ఉమ్మడి జిల్లా కు మంచి పేరు తేవాలి అని సూచించారు. జిల్లా కు అధిక నిధులు కేటాయించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.



# శాంతి భద్రతలే లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

మాట్లాడుతూ ప్రజల క్షేమమే పోలీస్ లక్ష్యమంటూ ముందుకు సాగుతున్నామన్నారు .ట్రాఫిక్ నియంత్రణకై తగు చర్యలు తీసుకుంటూనే అక్రమ ఇసుక రవాణా, సైబర్ నేరాలు, డ్రగ్స్ కంట్రోల్ గంజాయి అక్రమ రవాణా, సరఫరాపై డేగ కన్నేసి నట్లు తెలిపారు. అక్రమ భూకబ్జా దందా అరికట్టడం లో అన్నీ రాష్ట్రాల్లో కంటే ముందున్నామన్నారు. ట్రాఫిక్ పెరిగిపోతున్నందున నియంత్రించేందుకు గాను అనేక చర్యలు చేపడుతున్నామన్నారు . రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ , నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలను పట్టుకోవడంపై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ప్రతీ వాహనదారు ట్రాఫిక్ రూల్స్ ని ఖచ్చితంగా పాటించేలా అనేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఇతర ప్రాంతాల నుండి డ్రగ్స్ సరఫరా అవుతున్నట్లు వస్తున్నా సమాచారం మేరకు పోలీస్ వ్యవస్థ అలర్ట్ అయిందన్నారు .త్వరలో సిబ్బంది కొరత ను పూర్తిగా అధిగమిస్తామని అన్నారు. కొందరు ట్రైనింగ్ లో ఉన్నారని తెలిపారు. ఎప్పటికప్పుడు డ్రగ్స్ సరఫరా పై ఆరా తీస్తున్నామన్నారు . ఎక్కడి నుండి వస్తుంది?.. ఎవరి ధ్వారా వస్తుంది ఆరా తీస్తున్నామన్నారు .వారి కదలికలపై కన్నేసి పెట్టాం. ఎవరిని వదిలి పెట్టేది లేదన్నారు. ఈ మధ్య కాలంలో అక్కడక్కడా గంజాయి గుట్టుగా సరఫరా అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. అయితే ప్రత్యేక నివారణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. గంజాయి సరఫరా చేసే వారి కదలికలు ఆరా తీస్తున్నాం. తెలంగాణ లో గంజాయి ఉత్పత్తి లేదు. ఇతర ప్రాంతాల నుండి సరఫరా అవుతుందన్నారు. అక్రమ భూ కబ్జా దారులపై చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ రేంజ్ ఐజీ చంద్ర శేఖర్, కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి, జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్, రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్, పోలీస్ అధికారి శేషాద్రినీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ రాష్ట్రంలో నూతనముగా మంజూరైన ఇండియన్ ఇన్స్టిట్యూబ్ ఆఫ్ హ్యాండ్లూం టెక్నాలజీ హైదరాబాదు నందు మొదటి సంవత్సరం 2024–25 నకు 60సీట్లకు చేనేత,టెక్స్ టైల్స్ టెక్నాలజీ డిప్లొమా కోర్స్ లో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత జౌళి శాఖ జిఎం అశోక్ రావు తెలిపారు.మంగళవారం రోజున సిరిసిల్ల సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ కార్యాలయంలో కోర్సుకు సంబంధించిన అవగాహన సదస్సు ఏర్పాటు ఇట్టి సదస్సుకు చేనేత జౌళి శాఖ జనరల్ మేనేజర్ వి అశోక్ రావు హాజరై మాట్లాడారు.ఇండియన్ ఇన్స్టిట్యూబ్ ఆఫ్ హ్యాండ్లూం టెక్నాలజ (IIHT)ను మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగినదని, ఇట్టి కోర్సులో చేరుటకు 10వ తరగతి లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై,వయస్సు 01.07.2024 తేదీ నాటికి బి.సి,జనరల్ కేటగిరిలకు వయోపరిమితి 23 సంవత్సరములకు, షె.కు./షె.తే. వారికి 25 సంవత్సంములవరకు అనుమతించబడునని అన్నారు ఇట్టి దరఖాస్తులను ఈనెల 7వ తేదీ నుండి 31 వరకు స్వీకరించ బడునని ఇతర వివరములు, దరఖాస్తులు పొందుటకై tsht.telangana.gov.in వెబ్ సైట్ ను పరిశీలించాలని,పూర్తి వివరాలకై సహాయ సంచాలకులు చేనేత,జౌళి శాఖ కార్యాలయం బి.వై.నగర్, రాజన్న సిరిసిల్ల కార్యాలయంలో సంప్రదించ గలరని తెలిపారు.ఈ సమావేశంలో మ్యాక్స్ సంఘాల అధ్యక్షులు, ఎస్ఎస్ఐ యూనిట్ యజమానులు, చేనేత సహకార సంఘాల ప్రతి నిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యలను పరిష్కరించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల,టెక్స్టైల్ పార్క్ లోని కార్మికులు సమస్యలను పరిష్కరించాలని టేస్కో జిఎం.అశోక్ రావుకి వినతి పత్రం అందజేశారు. సిఐటియు పవర్లుమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్,జిల్లా అధ్యక్షులు కోడం రమణలు చేనేత జౌళి శాఖ కార్యాలయంలో టేస్కో జిఎం అశోక్ రావు,చేనేత జౌళి శాఖ జిల్లా ఎడి.సాగర్‌లను కలిసి సిరిసిల్ల,టెక్స్టైల్ పార్కులో పూర్తి స్థాయిలో పవర్లూమ్ పరిశ్రమలను ప్రారంభించే విధంగా,కార్మికులకు నిరం తరం ఉపాధి అవకాశాలను ఏర్పాటు చేయాలని అదేవిధంగా బతుకమ్మ చీరలకు సంబంధించి పవర్లూమ్ కార్మికులకు సిరిసిల్లలో మీటర్ కు 37 పైసలు, టెక్స్ టైల్ పార్కులో మీటర్ కు ఒక రూపాయి 12 పైసలు తగ్గించి ఇచ్చిన వాటిని వెంటనే అందించాలని కోరారు.2023వ సంవత్సరానికి సంబంధించిన యారన్ సబ్సిడీ డబ్బులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నల్దాస్ గణేష్, కూచన శంకర్, బెజుగం సురేష్,నక్క దేవదాస్, సిరిమల్ల సత్యం,సబ్బని చంద్రకాంత్,మచ్చ వేణు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గ నియామకం

## -చైర్మన్లు, వైస్ చైర్మన్ లకు పాలకవర్గ సభ్యులకు ఉత్తర్వులు అందించిన ఎమ్మెల్యే సత్యనారాయణ

**సూర్య తిమ్మాపూర్**



మానకొండూర్ నియోజకవర్గంలోని మూడు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతనంగా నియమాకమైన చైర్మన్లు, వైస్ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులకు మానకొండూర్ ప్రజా భవన్ కార్యాలయంలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ నియామక ఉత్తర్వులు అందించి పాలకవర్గ సభ్యులకు శాలువాలతో సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నేడు మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ డైరెక్టర్ పదవులు ఇవ్వడం జరిగింది ఇప్పుడు అవకాశం రాని నాయకులకు కార్యకర్తలకు రాబోయే రోజుల్లో ఇతర నామినేటడ్ పదవులు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కలిపిస్తాం అని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు అవకాశం కల్పిస్తాను ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి పైసలకు పదవులు అమ్ముకొనే నాయకుడిని కాదు ఒక కార్యకర్తను లీడర్ గా తయారు చేయడం నా బాధ్యత ఇప్పుడు చైర్మన్ గా డైరెక్టర్ గా ఎన్నికయిన ప్రతి ఒక్కరు రైతు కుటుంబం నుండి వచ్చినవారే వారికి రైతుల సమస్యలు పూర్తిగా తెలిసిన వారు కాబట్టి నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. మానకొండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా లలితాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మర్రి ఓదెలు ,వైస్ చైర్మన్ గా రామిడి తిరుమల్ రెడ్డి బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ గా పులి కృష్ణ , వైస్ చైర్మన్ గా చిలివేరు శ్రీనివాస్ రెడ్డి ఇల్లంతకుంట మార్కెట్ చైర్మన్ గా ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గా ఎనగందుల ప్రసాద్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, బందెల మహేందర్, అంజయ్య, శ్రీనివాస్, ఓదెలు, సహదేవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ పొంతన లేని వ్యాఖ్యలు చెయ్యకు, ప్రజల్లో పరువు తీసుకోకు

## -వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సంచలనాల కోసం, మీడియాలో హెడ్‌లైన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్‌పై పొంతన లేని వ్యాఖ్యలు చేయడం కేంద్రమంత్రి బండి సంజయ్‌కి అలవాటుగా మారిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఫైర్ అయ్యారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్ పై చేసిన విమర్శలను ఖండిస్తూ మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. అవినీతి కేసుల్లో మాజీ మంత్రి కేటీఆర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అరెస్టు చేస్తారని ఇటీవలే బండి సంజయ్ పేర్కొన్నారని తెలిపారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పై 100% నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారని పేర్కొన్నారు. వారం తిరక్క ముందే మళ్లీ ఉల్టా పల్టా, అర్థం పర్థం లేకుండా బండి సంజయ్ మాట్లాడుతూ అనవసరంగా కాంగ్రెస్ పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.ఒకసారి మాజీ మంత్రి కేటీఆర్ ను అవినీతి కేసుల్లో సీఎం రేవంత్ రెడ్డి తప్పకుండా అరెస్టు చేస్తారు నమ్మకం ఉందని బండి సంజయ్ మెచ్చుకున్నారని చెప్పారు.మరోసారి కాంగ్రెస్ పెద్దలతో కేసీఆర్ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని ఆరోపణలు చేయడం ఎంతవరకు కరెక్టో ప్రజలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకోవాల్సిన కర్మ కాంగ్రెస్ కు లేదని, కాంగ్రెస్ పార్టీ ఒక పెద్ద మహాసముద్రం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ గురించి చిల్లర మల్లరగా మాట్లాడడం బండి సంజయ్ మానుకోవాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిం చారు. ముఖ్యమంత్రిని కాంగ్రెస్‌ను ఒకసారి మెచ్చుకోవడం మరోసారి తిట్టడం బండి సంజయ్‌కి నిత్యం అలవాటుగా మారిందని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ప్రజలకు జ్ఞాపకశక్తి తక్కువ ఉంటుందని, వారికి జ్ఞాపకం ఉండదని, ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు గుర్తుంచుకోరని బండి సంజయ్ భావిస్తుంటారని తెలిపారు .ప్రజలు అన్ని గమనిస్తున్నారని, బండి సంజయ్ ఎప్పుడు ఏ విధంగా ఎలా మాట్లా డుతారు అనేది వారికి అర్థమైందని, కాంగ్రెస్‌పై లేనిపోని విమర్శలు చేస్తూ ప్రజల్లో మరింత చులకన కావద్దని బండి సంజయ్‌కి వెలిచాల రాజేందర్ రావు సూచించారు.ఆస్ట్రిచ్ పక్షి ఉన్న స్వభావం బండి సంజయ్‌కి ఉందని, ఆ పక్షి లాగా బండి సంజయ్ నిత్యం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బండి సంజయ్ తానే గొప్ప వ్యక్తినని నిత్యం అనుకుంటూ కాంగ్రెస్, ముఖ్యమంత్రి పై నిత్యం ఆరోపణలు చేయడం సరికాదని సూచించారు. మీకు దమ్ముంటే కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టు.. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి పెద్ద ఎత్తున నిధులు రాబట్టాలని వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి జూనియర్ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక

**సూర్య కొత్తపల్లి**



క్రీడా ప్రపంచంలో బాస్కెట్బాల్కు ప్రత్యేకత ఉన్నదని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించే గొప్ప క్రీడ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి అన్నారు . కొత్త పల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు రాష్ట్ర స్థాయి జూనియర్ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి అభినందన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాస్కెట్బాల్లో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా విజయాలను సాధించే విధానాలను చాలా తెలుసుకుంటామని చెప్పారు. బాస్కెట్బాల్లో లభించే లాభాలు అధికంగా ఉంటాయని చెప్పారు. విద్యార్థులకు పోటీతత్వంతో పాటు సత్సంబంధాలు ఏర్పరిచే విధంగా ఉంటాయని తెలుపుతూ ప్రతి విద్యార్థి క్రీడా రంగాల్లో పాల్గొని వాటిలోని విషయాలను సముచితంగా తెలుసుకొని ఉత్తమంగా ఉండాలని వారు సూచించారు. క్రీడల ద్వారా కలిగే విశిష్ట లాభాలవలన పాఠశాల విద్యా ప్రణాళికలో భాగంగా విద్యార్థులను వివిధ పోటలకు ఎంపిక చేయడమే కాకుండా అందులో విజయాన్ని సునాయాసంగా అందుకోవడానికై ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని చెప్పారు.ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరిక్ష నిర్వహిస్తామని అందులో ప్రతిభను కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో జిల్లా కేంద్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో కరీంనగర్ జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ వారు నిర్వహించినటువంటి జిల్లా స్థాయి పోటీలలో పాఠశాలకు చెందిన అశ్విన్.జి., రాఘవేంద్ర.కె, సిద్దార్థ్, మోహనిష్, మోట్వాని శరన్, రణదీర్ బాలుర విభాగంలో, బాలికల విభాగంలో ముగ్గా, సనికితి, జస్లిన్, కె. పూజిత చౌదరి, అండర్ 16 విభాగంలో అత్యుత్తమ ప్రద ర్శన కనబర్చడమే కాకుండా త్వరలో ఈ నెల 25 మరియు 26 తేదీలలో మహబూబ్నగర్ జిల్లాలో నిర్వహింపబడే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడం చాలా గొప్ప విషయమని ప్రశంసించారు.ఎంపికన విద్యార్థులందరికి పుష్పగు చ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి జాతీయ స్థాయి పోటీలకు సైతం ఎంపికై నూతన ఒరవడిని సృష్టించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ కవితతో మాజీ మంత్రి

# కొప్పుల ఈశ్వర్ ములాఖత్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

న్యూఢిల్లీ తీహార్ జైలులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్. రమణ మంగళవారం ములాఖాత్ అయ్యారు. ములాఖాత్ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అయితే నేడు సుప్రీం బెయిల్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. వచ్చే మంగళవారం అంటే ఆగస్టు 27 కి వాయిదా వేసింది. శుక్రవారం నాటి కల్లా కౌంటర్ దాఖలు చేయాలని ఈడీకి ఆదేశాలు జారీ చేసింది.



# అభివృద్ధిని పక్కనబెట్టి బిఆర్ఎస్ విలీనం అవుతుందంటూ వారిద్దరు మాట్లాడడం విడ్డూరంగా ఉంది

## -కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కాంగ్రెస్ లో బిఆర్ఎస్ విలీనమవుతుందంటూ బండి సంజయ్ కాదు బిజెపిలో విలీనమవుతుందంటూ రేవంత్ రెడ్డిలు అనడం విడ్డూరంగా ఉందని కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఎద్దేవా చేశారు. కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీరేమైనా బ్రోకర్లా విలీనం కోసం మీరేమైనా మధ్యవర్తిత్వం వహిస్తున్నారా వీలీనంపై పార్టీ అధినాయకత్వాలు మీకు చెప్పాయా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులు... మాజీ సిఎం కెసిఆర్. మాజీ మంత్రి కెటిఆర్‌లను దూషించే బండి సంజయ్ లీడర్ అయ్యాడు.కెసిఆర్, కెటిఆర్ లను తిట్టి మొదటి సారి ఎంపిగా గెలిచిన నువ్వు. కరీంనగర్ అభివృద్ధి కోసం రూపాయి కూడా తీసుకు రాలేదు అని అన్నారు.కెసిఆర్, కేటీఆర్ లను తిట్టిన బండి సంజయ్ అదృష్టవశాత్తు రెండవసారి ఎంపీగా గెలిచి కేంద్రంలో మంత్రి అయితే ఇక్కడ రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు అని అన్నారు. మీ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి నెలలు గడిచినా ఇంకా బిఆర్ఎస్ నాయకులను తిట్టడం మానుకోలేదు అని అన్నారు. ఆర్ఓబి పనులు నత్తన నడక నడుస్తూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటివరకు అప్రోచ్ రోడ్ కూడా ఏర్పాటు చేయలేదు... నీకు మనసు అనేది ఉంటే వెంటనే కాంట్రాక్టర్ తో మాట్లాడి అప్రోచ్ రోడ్డును ఏర్పాటు చేయించాలి అని అన్నారు. నిన్న ఇండియాకు వచ్చిన శ్రీలంక మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి ఈ ప్రాంత అభివృద్ధిపై కితాభివ్వడం ఇక్కడ జరిగిన అభివృద్ధికి నిదర్శనం అని అన్నారు. బండి సంజయ్ కి అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే ఆగిపోయిన మానేరు రివర్ ఫ్రంట్ పనులపై మాట్లాడాలి. కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు చేసిన నాయకులకు కాలేశ్వరం ప్రాజెక్టు నుండి జరుగుతున్న ఎత్తిపోతలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మిడ్మనేర్ నుండి నీటిని అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్ కు తరలిస్తున్న కాంగ్రెస్ నాయకులు.. కరీంనగర్ లోయర్ మానేరు జలాశయానికి ఎందుకు తరలించడం లేదు. ఎల్ఎండికి నీటి విడుదలపై బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదు అని అన్నారు. తెలంగాణ ప్రజలకు జరిగే అన్యాయం అభివృద్ధి సంక్షేమం కోసం పోరాడే పార్టీ బిఆర్ఎస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలయేంతవరకు పోరాటాలు చేస్తాం. కాంగ్రెస్ బిజెపి పార్టీలకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ యూత్ నగర ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్, ప్రధాన కార్యదర్శి వాజిద్, కరీంనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరే రవి గౌడ్, 55వ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గురుకులాలకు బడ్జెట్ కేటాయింపు పట్ల హర్షం

**సూర్య జమ్మికుంట**



ప్రతి సంవత్సరం ఐదు వేల కోట్లతో 120 నూతన గురుకులాలు భవనాలను నిర్మిస్తాం అనే నిర్ణయం తీసుకున్న తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క్ , పొన్నం ప్రభాకర్ కు గురుకులాల తల్లిదండ్రుల పక్షాన తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టి.జి.పి.ఏ) రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ సమైఖ్య ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 265 గురుకులాలు మాత్రమే ఉండగా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత నాటి ముఖ్య మంత్రి కేసీఆర్ నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాలు సుమారు 885 ఏర్పాటు చేశారని ఆయా గురుకులాలకు స్థలాలు కేటాయించి పక్క భవనాలకు బడ్జెట్ కూడా కేటాయించి ఆ బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో ఈ దుస్థితి వచ్చిందని అవేదన వ్యక్తం చేశారు.దాని ఫలితమే నేటి వరకు అద్దె ఇరుకు భవనాలలో సుమారు 4 లక్షల పై చిలుకు మంది నిరుపేద విద్యార్థిని, విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారనీ వారందరూ అద్దె భవనాల్లో సరైన మౌలిక వసతులు లేక ఇరుకైన తరగతి గది ,అదే పడక గది కావడంతో ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు.ఏకకాలంలో తగిన బడ్జెట్ కేటాయించి 885 పైచిలుకు నూతన గురుకులాలకు పక్క భవనాలు నిర్మించే విధంగా చర్యలు తీసుకొని పేద విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందించి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన తుమ్మనపల్లి

**సూర్య తిమ్మాపూర్**



బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన పులి కృష్ణకి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపినారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు మేరకు భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. భారత దేశానికి రాజీవ్ గాంధీ ప్రధానిగా చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భీమా సంతోష్, మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్, సరసాని తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ లంబ లక్ష్మణ్, మదాసు రవి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నెరెళ్ళ మహేష్, ఉపసర్పంచ్‌లు కొండ వెంకటేష్ గౌడ్, అవునూరి శ్రీధర్, కస్తూరి హరికిరన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓరగంటి తిరుపతి, ఉపాధ్యక్షులు ఓర్సు విజయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి తిరుపతి గౌడ్, ఈర్నాల రాజేశ్వర, కొంద్ర గంగారెడ్డి, కాసరపు ప్రవీణ్ గౌడ్, జెరిపోతుల కొమురయ్య, చిర్ర దిలీప్, చేవులమద్ది గంగాధర్, అత్తెన శివయ్య, బెక్కం గంగారాం, కొక్కుల జలంధర్, ఆకుల సుమన్, గుంటుకుల నర్సయ్య, గడ్డం తిరుపతి రెడ్డి, పురపాటి కృకరెడ్డి, సంగెం తిరుపతి, రాంరెడ్డి, తూర్పటి అంజన్న, దేవరకొండ శ్యామ్, నక్క కొమురయ్య, ఒరగంటి అశోక్, సికిణికాంతం నాగయ్య, దాసారపు సదానందం, రపుకందుకూరి శ్రీనివాస్, అత్తెన శివరాజం, బుర్ర భూమయ్య గౌడ్, నక్క గంగరాజం, గడుగు విజయ్, కనుక నవీన్, నేరెళ్ల రాజిరెడ్డి, అరికిళ్ళ రాజేష్, నల్ల రాంరెడ్డి, దండిగా రవి, కొత్తూరి స్వామి, బెకం రాజయ్య, మామిడిపెల్లి రమేష్, రాజు, రాజేందర్, కృస సాగర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇదగోటి సురేందర్, నల్ల విక్రమ్ రెడ్డి, పురంశెట్టి గౌతం రాజ్, గంగాధర మధుసుధన్, తాంద్ర పవన్, దాసరి వెంకటేష్ గౌడ్, టౌన్ అధ్యక్షులు తుడం నవీన్, కొండ మారుతి, ఓర్పుల రాకేష్ యాదవ్, తుల్ల అజయ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కోసం కృషి చేసిన రాజీవ్ గాంధీ

**-జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల**



రాజీవ్ గాంధీ మహిళా సాధికారత కోసం కృషి చేశారని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గాంధీ 79వ జయంతి సందర్భంగా జగిత్యాలలోని ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే ఆనాడు రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేయడమే కారణమన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చేర్మెన్ లు గిరి నాగభూషణం, దేశాయి, పీసీసీ నాయకులు బండ శంకర్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ సర్పంచి తాటిపర్తి శోభారాణి, పిప్పరి అనిత, కౌన్సిలర్లు దుర్గయ్య, కాంగ్రెస్ నాయకులు బొల్లి శేఖర్, ధ్యావర శ్రీనివాస్, వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని శివ గాయత్రి వృద్ధ ఆశ్రమంలో జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణి చేసి అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో గంగారాం, రంగు నర్సయ్య, జగిత్యాల మండల అధ్యక్షులు కొక్కుల ప్రభాకర్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు బాలే వరుణ్ కుమార్, దేవ్ సింగ్ రాథోడ్, మహిళా వింగ్ కన్వీనర్ సాతారపు పద్మ, ఎనుగందుల రాజేంద్రప్రసాద్, శైలజ, రేని అంజయ్య, జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ సంగేపు ముత్తు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి పెల్లి గంగ ప్రసాద్, కళాశ్రీ అధినేత గుండేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో రైతుల నిరసన

**సూర్య జగిత్యాల**



జగిత్యాల అర్బన్ మండలం అంబరిపేట గ్రామంలో రైతు వేదికవద్ద రైతులు మంగళవారం నిరసనచేపట్టారు.రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేసిన రుణమాఫీ చాలాగ్రామాల ప్రజలకు అందలేదని రైతులు తెలిపారు.రుణమాఫీ జరగని రైతులు బ్యాంకులకు వెళ్తే అగ్రికల్చర్ ఆఫీసర్లను అడగాలని చెప్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం వదిలిపెట్టి బ్యాంకులు అగ్రికల్చర్ ఆఫీసర్ల చుట్టూ తిరుగుతున్నామని వాపోయారు. ప్రభుత్వం రుణమాఫీ గురించి మేనిఫెస్టోలో స్పష్టంగా పొందుపరిచి ఉంటే రైతులకు అవగాహన ఉండేదని అన్నారు..కాబట్టి ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

## ఈనెల 25న వాల్మీకి ఆవాస నూతన భవన ప్రారంభోత్సవం

**-ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



సేవా భారతి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని గీత విద్యాలయం గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసం నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఈనెల 25న నిర్వహించనున్నట్లు ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్, ఆవాస భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ భీమనాత్ని శంకర్ అన్నారు. నూతన భవన ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను మంగళవారం వాల్మీకి ఆవాస ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ భీమనాత్ని శంకర్ మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా గ్రామీణ, నిరుపేద నిరాశ్రయ బాలల కోసం వాల్మీకి ఆవాస విద్యాలయాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంతకాలం సొంత భవనం లేకపోవడంతో విద్యార్థుల ఇబ్బందుల దృష్ట్యా సమాజంలోని అనేకమంది దాతల సహకారంతో నూతన భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. నూతన భవనం ప్రారంభోత్సవానికి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్సీలు టి.జీవన్ రెడ్డి, ఎల్, రమణ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, తోపాటు సేవా భారతి అఖిలభారత అధ్యక్షులు పన్నాలాల్ బన్సాలి, క్షేత్ర సేవ ప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్,రాష్ట్ర కార్యదర్శి రామ్మూర్తి, శ్రీ వేణుగోపాలచార్య కౌశక, డాక్టర్ శరత్ తోపాటు ఆవాస శ్రేయోభిలాషులు పాల్గొంటారని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు విచ్చేసి విద్యార్థులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాస అధ్యక్ష, కార్యదర్శులు జిడిగే పురుషోత్తం, మదన్మోహన్రావు, కమిటీ సభ్యులు అశోకరావు, సంపూర్ణ చారి, టీవీ సూర్యం, శ్రీనివాస్, వెంకటేశ్వర్రావు, హరీష్, నరసింగరావు, కైలాసం, గుండా సురేష్, ఆవాస ప్రముఖ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ ఆఫీసర్ల సమావేశం

**సూర్య మేడిపల్లి/బీమారం**

బిస్థానిక బీమారం మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం రోజు బూత్ లెవల్ ఆఫీసర్ ల సమావేశం తహసీల్దార్ రవికిరణ్ ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశంలో రవికిరణ్ మాట్లాడుతూ బీమారం మండల పరిధిలో 20పోలింగ్ బూత్ లు ఉన్నాయని,అన్ని పోలింగ్ బూత్ లలో బూత్ లెవల్ ఆఫీసర్ లు తప్పనిసరిగా ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ నమోదు సర్వే చేయాలని కోరారు.ఎవరైనా చనిపోతే ఓటర్ లిస్ట్ నుండి తొలగించాలని అన్నారు.ప్రతి బూత్ లెవల్ ఆఫీసర్ కనీసం50మంది ఓటర్ లను కలువలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజారాం,సీనియర్ అసిస్టెంట్ మంగ్య నాయక్,జూనియర్ అసిస్టెంట్ రమేష్,బూత్ లెవల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



## ఈ నెల 23 న ముసాయిదా రెవెన్యూ చట్టంపై ప్రజాభిప్రాయ సేకరణ

**-కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల**



తెలంగాణ ప్రభుత్వము కొత్తగా ప్రవేశ పెట్టిన ముసాయిదా రెవెన్యూ చట్టం – 2024 పై అభిప్రాయాలను సేకరించుటకు ఈ నెల 23 న కలెక్టరేట్ లో సమావేశమును ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ సమావేశ మందిరంలో ఉదయము 10 గంటల నుండి 1 గంట వంకు ముసాయిదా రెవెన్యు చట్టం 2024 పై చర్చ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి. మేధావులు, రైతులు విశ్రాంత ఉద్యోగులు, విశ్రాంత రెవెన్యు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, పాత్రికేయులు, న్యాయవాదులు, ప్రజలు, ఆసక్తి గల వ్యక్తులు, రెవెన్యూ సంఘం ప్రతినిధులు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఇతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని సలహాలు సూచనలు తెలపాలన్నారు.

## బదిలీ పై వెళుతున్న ఏఈఓ కు ఘన సన్మానం

**సూర్య ఎండపల్లి**



ఎండ పల్లి మండలంలో వ్యవసాయ విస్తరణ అధికారిగా గత ఏడు సంవత్సరాల నుండి ఉమ్మడి వెల్గటూర్ మండలం ప్రస్తుత ఎండపల్లి మండలం లోని గొడిశల పేట గ్రామ ఏఈ వో అయ్యోరి వినోద్ బదిలీపై వెళ్లగా రైతు వేదికలో, వైస్ ఎంపీపీ ముసుగు కవిత దేవేందర్ రెడ్డి, గొడి షెల పేట తాజా మాజీ సర్పంచ్ మెతుకు స్వరూప స్వామి శాలువాతో సత్కరించి మెమొంటో ప్రధానం చేయడం జరిగింది, అనంతరం ముసుగు కవిత దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ వెల్గటూర్ ఏవో కార్యాలయంలో కానీ అక్కడినుండి గోడిషల పేట రైతువేదికలో రైతులకు పంటలపై వివిధ సూచనలు చేస్తూ అందరి మన్ననలు పొందినందుకుగాను చాలా సంతోషంగా ఉందని అన్నారు ఉద్యోగరీత్యా బదిలీపై వెళ్లడం సాధారణం కనుక ఎక్కడికి వెళ్లినా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నమని తెలిపారు , ఈ కార్యక్రమంలో ముంజంపల్లి మాజి సర్పంచ్ పందిళ్ళ రాజేందర్ రెడ్డి సూరారం మాజి సర్పంచ్ చిన్న రాజయ్య గొడిశలపేట మాజి సర్పంచ్ గోపు పోచయ్య, అరికెల్ల మహేందర్, మెతుకు రమేష్, గాదం భాస్కర్, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు

## పోస్టర్, కరపత్రం ఆవిష్కరణ

**సూర్య ఇబ్రహీం పట్నం**



వర్షకొండ గ్రామంలో బాంసెఫ్ మరియు రాష్టియ మూల్ నివాసి సంఘ్ RMS 11వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. సంగారెడ్డి జిల్లా అంబేద్కర్ భవన్ లో జరుగు మహాసభలకు జగిత్యాల్ జిల్లానుండి అధిక సంఖ్యలో హాజరు కావాలని BC,SC,ST మైనార్టీ లు మహిళలలు పూలే అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలనీ పిలుపు నివ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో బాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షులు బట్టిచెన్నయ్య, RMS కోరుట్ల నియోజకవర్గ నాయకులు గుజ్జరి ప్రకాష్, మాజీ మార్కెట్ కమిటీడైరెక్టర్ దోమకొండరాజన్న, బాయిలింగారెడ్డి, బాయిరాకేష్, బోయినితిరుమలేష్, ఖాసీంబహుజన్, రామదాసు, విజయ్, నర్సయ్య, వెంకటేష్, ప్రశాంత్, మోహన్, గణేష్, దశకుమార్. శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## గర్ల్స్ హాస్టల్ లో ఏఎన్ఎం, వంట సిబ్బంది పోస్టుల భర్తీకి ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి మోడల్ స్కూల్ కు సంబంధించిన గర్ల్స్ హాస్టల్లో ఏఎన్ఎం, వంట సిబ్బంది పోస్టుల భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈఓ గాయత్రి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక ఏఎన్ఎం పోస్టు ఒకటి హెడ్ కుక్, రెండు అసిస్టెంట్ కుక్ అనుభవం కలిగిన మహిళ అభ్యర్థులు ఈనెల 19నుండి 23వ తేదీ వరకు కేజీబీవీలో దరఖాస్తులు చేసుకోవాలని జగిత్యాల ధరూర్ క్యాంపు కేజీబీవీలో దరఖాస్తులు ఇవ్వగలరని కోరారు. ఏఎన్ఎం పోస్టుకు అర్హతలు ఇంటర్, ఎంపీహెచ్డబ్ల్యూ ఏఎన్ఎం ట్రైనింగ్ ఆర్ జి ఎన్ ఎమ్ ట్రైనింగ్, హెడ్ కుక్ తరగతి ఉండాలని, అసిస్టెంట్ కుక్ ఏడవ తరగతి వరకు చదివి ఉండాలని అర్హులైన మహిళలు బయోడేటా ఫారం తో పాటు ఎస్ఎస్సి మెమో, ఏడో తరగతి మేమో సంబంధిత సర్టిఫికెట్లు తీసుకొని దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. వివరాలకు 8522080903 సంప్రదించాలని కోరారు.

## కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం...రుణమాఫీ పై ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

### -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. మంగళవారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ వరంగల్ లో రైతు డిక్లరేషన్ సభ లో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు.ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన కార్యక్రమం అని అన్నారు. ఏకకాలంలో రైతుల రుణం మాఫీ అవుతుండడంతో రైతన్నలు సంబరాలు చేసుకుంటుంటే అది ఓర్వలేక ప్రతిపక్షాలు అబండాలు మోపే ప్రయత్నం చేయడం దుర్మార్గమని అన్నారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణ ను బిఆర్ఎస్ చేతిలో పెడితే రైతులకు రుణమాఫీ చేయడంలో పూర్తిగా విఫలమైందని



విమర్శించారు. 7 లక్షల కోట్ల అప్పులు ఉన్న తెలంగాణలో ఒకేసారి రూ.రెండు లక్షలు రుణమాఫీ చేయడం ఆర్థిక భారం అయినప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులను చంపింది. బిజెపి అధికారంలో ఉన్న ఏ ఒక్క రాష్ట్రంలో కూడా రుణమాఫీ చేయలేదని అలాంటివారు తెలంగాణలో రైతుల గురించి మాట్లాడడం విడ్డూరమని అన్నారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ అమలు చేస్తున్నారని ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. బ్యాంకులలో సాంకేతిక కారణాలతో కొంతమందికి రుణమాఫీ కాలేదని అలాంటివారు రైతు వేదికలలో ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ సెంటర్లను సంప్రదించి ఫిర్యాదులు అందజేయాలని వాటిని పరిశీలించి అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు27,471 మంది రైతులకు రూ. 192.95 కోట్లు రుణమాఫీ జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నయ్య గౌడ్, సారయ్య గౌడ్, నూగుల మల్లయ్య, మస్రత్, అక్బర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా నేడు భారత్ బంద్ విజయవంతం చేయండి

**సూర్య మంథని**



ఎస్సీల వర్గీకరణ వ్యతిరేకిస్తూ బుధవారం జరిగే భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర నాయకులు దాసరి దశరథం, నూకల బానయ్య లు పిలుపునిచ్చారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. మాలల వలనే మాదిగ సోదరులకు అన్యాయం జరుగుతున్నట్లు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. మాదిగ సోదరులు వృత్తి ధర్మాన్ని పాటిస్తుండగా, మాలలంతా చదువుకుంటూ రాజకీయ, ఉద్యోగ, ఇతర రంగాల్లో ఉన్నతంగా ఎదుగుతూ వస్తున్నారన్నారు. మాలలు కేవలం రిజర్వేషన్లు వాడుకొని అభివృద్ధి చెందుతున్నారు అనడం సరికాదన్నారు. ఈ క్రమంలో ఎస్సీల వర్గీకరణలో ఇతర సోదర కులాల జనాభాను చూపకుండా మాలలను ఈ గ్రూపులో చేర్చడం పట్ల తీవ్ర అన్యాయానికి గురవుతున్నామన్నారు. వర్గీకరణతో దళితుల ఐక్యత విచ్ఛిన్న మవుతుందన్నారు. వర్గీకరణతో రాజకీయాలు చేయడం సరికాదని వర్గీకరణ నిలిపి వేసే వరకు ఉద్యమిస్తామన్నారు. బిజెపి మాదిగల మద్దతుగా వర్గీకరణ కోసం కృషి చేయడం సరికాదన్నారు. భారత్ బంద్ కు అన్ని వర్గాల ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు అప్పల పోచయ్య, జంజర్ల రాజు, ఆర్ల జ్ఞాని, బడికెల నర్సయ్య, సుంకే రామ్మూర్తి, దాసరి గట్టయ్య, కొవ్వూరి వేణు ప్రసాద్, బొడ్డేల ఆనంద్, పోనుగంటి రమేష్, రాదండి శంకర్, జంజర్ల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## కూలీ మృతి చెందిన క్వారీని సీజ్ చేయాలి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



ఎండపల్లి మండలం మారేడుపల్లిలో నిర్వహిస్తున్న లక్ష్మీ గణపతి బండ క్వారీలో పని చేసి మృతి చెందిన కూలీ కుందన్ కుమార్ కుటుంభానికి రూ. 30 లక్షలు నష్టపరి హారం చెల్లించాలని దళిత బహుజన లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు బొంకూరి కైలాసం డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం పెద్దపల్లి కార్మిక శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. మృతికి కారణమైన క్వారీని సీజ్ చేయాలని కోరారు. అలాగే సుల్తానాబాద్ గోదాములో మరణించిన కూలీ మృతిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కండె కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మరణలోనూ చిన్నయ్య మహోపకారం

### - నేత్రదానంతో ఇద్దరికి కంటి వెలుగులు

**సూర్య 8ఇంక్లైన్ కాలనీ**



సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ ఇంటి పెద్ద మరణించిన విషాదంలో కూడా వారి కుటుంబ సభ్యులు సమాజ హితం కోసం మృతుని నేత్రాలను దానం చేసి ఇద్దరినీ అంధులకు చూపును ప్రసాదించి పలువురికి స్ఫూర్తిగా నిలిచారు. పెద్దపెల్లి జిల్లా అల్లూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొగ్గుల చిన్నయ్య ఈరోజు తెల్లవారుజామున మృతి చెందారు. దుఃఖంలో ఉన్న భార్య పుల్లమ్మ కొడుకులు శ్రీనివాస్ ,సునీత, రాజు ,వనిత కూతురు పద్మ సాయికుమార్ అల్లూరు మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి గారి అవగాహనతో మృతుని నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి కే.ఎస్.వాసు ఆధ్వర్యంలో మృతుడి నేత్రాలను ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ సతీశ్ కుమార్ సేకరించి హైదరాబాద్ తరలించారు.ఈ కార్యక్రమంలో మారెల్లి రాజిరెడ్డి లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారత రత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య కమాన్‌పూర్**



కమాన్‌పూర్ మండల కేంద్రంలోనీ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి అధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భగా చిత్ర పటానికి పూల మల వేసిన తరువాత ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు దాసరి గట్టయ్య అబ్దుల్ రఫీక్ నగునూరి నర్సయ్య గెల్లు లింగయ్య చాట్ల గట్టయ్య భూంపెల్లి రాజయ్య అనవేన లక్ష్మీ రాజం మల్యాల చిన్న తిరుపతి దాసరి రాంచందర్ సామ్రాట్ గర్రెపెల్లి వెంకన్న చాట్ల రాయమల్లు గొడిసేల స్వామీ అబంటి కనకయ్య దాసరి రామస్వామి రాణవేణి లక్ష్మణ్ బిళ్ల కృష్ణ తాటికొండ ప్రకాష్ యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**సూర్య మంథని రూరల్**

పెద్దపల్లి జిల్లా మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని దుబ్బపల్లి ప్రాంతంలోని చెట్లపొదల్లో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు,ఎస్ఐ రవి, ప్రసాద్ సిబ్బందితో పేకాట స్థావరంపై రైడ్ చేసి-20390 రూపాయల నగదు, 03బైక్‌లు, 07మొబైల్‌లు, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం మంథని పోలీస్ స్టేషన్‌లో స్వాధీనపరిచారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాల్వ శ్రీరాంపూర్ కాంగ్రెస్ మండల నాయకులు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ,మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ ల ఆదేశాల మేరకు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి మునీర్, గ్రామ శాఖ అధ్య క్షులు అల్లం దేవేందర్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సొన్నాయి టెంకం శివరామకృష్ణ, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, నాయకులు సబ్బని రాజమల్లు, గీస రాజయ్య, ఆషాడపు సురేష్,జిన్న రామచంద్రారెడ్డి,వడ్లూరి సాగర్, కల్వల శ్యామ్, నేదురు రమేష్, తాండ్ర మల్లయ్య, గోవర్ధన్,ఎనగంటి రవి, మల్లేష్, బండి శ్రీధర్,మోటం రాజశేఖర్,రామచంద్రం, చింతల ప్రకాష్,రాసకట్ల చంద్రమౌళి,రాస మల్ల ఇస్తారి, తుండ్ల రాజు, చెవుల రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ పై చర్యలు తీసుకోవాలి

### -మంథని ఆర్డీవోకు నాయి బ్రాహ్మణ సంఘాల వినతి పత్రం అందజేత

**సూర్య మంథని**



మంథని ప్రభుత్వ సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ స్వాతంత్ర్య దినోత్సవం రోజున నాయి బ్రాహ్మణ సోదరి, హాస్పిటల్ లో పని చేసే కాంట్రాక్టు కార్మికురాలు విష్ణు భక్తుల పూర్ణిమ పట్ల జరిగిన అనుచిత ప్రవర్తనను మంథని నాయి బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షులు బొమ్మ కంటి మల్లేష్, సంఘ సభ్యులు, ప్రజా సంఘాల అధ్యక్షుడు బూడిద గణేష్ లు తీవ్రంగా ఖండిస్తు, మంథని ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. మూడు నెలలు క్రితం పూర్ణిమ భర్త విష్ణు భక్తుల శ్రీనివాస్ సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తూ మరణించడం జరిగిందని, మరణా ంతరం ఇద్దరు ఆడపిల్లలతో బ్రతుకు బండి నడపడానికి విష్ణు భక్తుల పూర్ణిమ పేషంట్ కేర్ బాధ్యతలు నిర్వహిస్తుంది. గత వారం రోజుల క్రితం మంచిర్యాల నుండి హాస్పటల్ సూపరింటెండెంట్‌గా వచ్చిన డాక్టర్ రాజశేఖర్ స్వాతంత్ర దినోత్సవం రోజున పూర్ణిమచే కాళ్లకు ఉన్న బూట్లను తుడ వమని, బూట్లలో ఉన్న ఇసుకను తీయమని బ్రిటిష్ దొరల వలే హుకుం జారీ చేసి తుడిపించడం జరిగిందని, స్వాతంత్ర దినోత్సవం రోజునే ఒక మహిళా సోదరిపట్ల అవమానకరంగా వ్యవహరించిన సదరు డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని మంథని మండల నాయి బ్రాహ్మణ సంఘం , కుల సంఘాలు, ప్రజాసంఘాలు, ప్రభుత్వాన్ని కోరుతూ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంథని నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు, ప్రజా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం...

**సూర్య- పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం లోని రాఘవ పూర్ గ్రామం లో రాఘవ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువూరికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మాత్రలను పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో ఎంపివో ఫయాజ్, పంచాయతీ కార్యదర్శి రవి, అంగన్వాడీ టీచర్ లు, ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్ లతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వేగ నియంత్రణకు చర్యలు-ఏసిపి జి కృష్ణ

**సూర్య-పెద్దపల్లి టౌన్**



రాజీవ్‌రహదారిపై వేగాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుం టామని ఏసిపి జి కృష్ణ అన్నారు. సీపీ రామగుండంగారి ఆదేశానుసారం రోడ్ జంక్షన్ల అభివృద్ధి, ట్రాఫిక్ సిగ్నల్స్, సీసీ కెమెరాల ఏర్పాటు, థర్మోప్లాస్టిక్ పెయింటింగ్‌లు, సైనేజీ బోర్డు ల ఏర్పాటు పై వివిధ శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రమాదల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, జంక్షన్‌ల వద్ద మరమ్మత్తు లు మొదలైన ఏర్పాటు గురించి చర్చించారు. పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, మున్సిపల్ కమీషనర్ వేంకటేష్ లు ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, పెద్దపల్లిట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, ఆర్ అండ్ బి జేఈ హెచ్ కె ఆర్ రోడ్ లైన్స్ మేనేజర్ రామక్రిష్ణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డబుల్ "ట్రబుల్"



**- సమస్యల వలయంలో రెండు పడకల ఇళ్ళ లబ్ధిదారులు**

**- పారిశుధ్యం అస్తవ్యస్తం, విజృంభిస్తున్న దోమలు, రోగాల బారిన జనం**

**సూర్య భీమ్‌గల్**

గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించి, అందజేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివసిస్తున్న లబ్ధిదారులు పలు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు భీమ్‌గల్ లో డబుల్ బెడ్



రూమ్ ఇళ్లను పంపిణీ చేసింది. గతేడాది సెప్టెంబర్ 24 న గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ,ప్రస్తుత ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి 288 మంది లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేసి, పట్టాలు అందజేశారు.

### పట్టించుకోని పురపాలక సంఘం అధికారులు

డబుల్ బెడ్ రూం ఇళ్లను పంపిణీ చేశాక కొన్ని నెలలు చెత్తను,పురపాలక సంఘం కార్మికులు తీసుకెళ్ళేవారు. ఎన్నికల అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మా పరిధిలోకి రాదని పురపాలక సంఘం అధికారులు అంటున్నారని, అలాగే పక్కనే ఉన్న సంతోష్ నగర్ తండ గ్రామపంచాయితీ అధికారులు మిమల్ని మా పంచాయితీలో ఇంకా కల్పాలేదని అంటున్నారని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు వాపోతున్నారు. అధికారులు ఎవరు పట్టించుకోకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకపోవడంతో దోమల బెడద త్రీవంగా ఉందనీ, దీంతో రోగలబారిన పడుతున్నామన్నారు. ఈ విషయం పై ప్రజావాణిలో కలెక్టర్ కి పిర్యాదు చేశామని, ఇప్పటికైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి డబుల్ బెడ్ రూం కాలనిలో సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

### త్రీవంగా పారిశుధ్య సమస్య....



ఇళ్లు మంజూరైన సంతోషమే కానీ త్రీవ పారిశుధ్య సమస్యల వల్ల ఇక్కడ ఉండలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోవడంతో డ్రైనేజీ నీరు ఇళ్ళ మధ్యకు వచ్చి చేరుతోంది. అధికారులు స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలి

**గుమ్మడేల్లి కొండల్ ( స్థానిక నివాసి )**

## సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే

**సూర్య, వీణవంక**



సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీ దేనని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని వీణవంక మండల కేంద్రంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ సమగ్రత, సమైక్యత కోసం తన ప్రాణాలనే ధారపోశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాహెబ్ హుస్సేన్, గంగాడి రాజిరెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, చినాల ఐలయ్య, పంజాల సతీష్ గౌడ్, మసాడి చొక్కరావు, జున్నుతుల మధుకర్ రెడ్డి, కర్ర తిరుపతి రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ గూటం సమ్మి రెడ్డి, మాదాసి సునీల్, రాచపల్లి సంపత్, మ్యాడగొని శ్రీనివాస్, అడిగోప్పుల సంపత్, కట్కూరి ఉపేందర్ రెడ్డి, రాజు, మండల గట్టయ్య, నాగిడి రాంరెడ్డి, గెల్లు కొమురయ్య, మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బంద్ ను విజయవంతం చేయండి

**- మాలమహానాడు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మేడి అంజయ్య**

**సూర్య తిమ్మాపూర్**



SC ఉప వర్గీకరణ చేసుకునే వెసులుబాటును రాష్ట్రాలకు కల్పిస్తూ అగస్టు1 న దేశ అత్యున్నత న్యాయస్థానం సూప్రీంకోర్టు 7 గురి దర్మాసనం ఇచ్చిన తీర్పును నిరసిస్తూ, కోర్టు నిర్ణయాలల్లో రాజకీయ జోక్యంను వ్యతిరేఖిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న దళిత సంఘాల భారత్ బంద్ పిలుపు మేరకు అగస్టు 21 జరిగే బంద్ కు వ్యాపార,వాణిజ్య రంగాలు,విద్యాసంస్థలు, పాఠశాలలు, కళాశాలలు,ప్రైవేటు మరియు ఆర్టీసి యాజమాన్యంలు, ఆటో యునియన్ కార్మిక సోదరులు,ప్రభుత్వ ప్రయివేటు ఉద్యోగస్తులు సహకరించాలని మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ సవరణ జరగకుండా వర్గీకరణ ఎలా సాద్యం అని ప్రశ్నించారు. దళితుల్ని రాజ్యాదికారం నుండి దూరం చేసే ఈ కుట్రలను తిప్పికొట్టాలని అంబేద్కర్ వాదులను కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల బంద్ శాంతియుతంగా నిర్వహించాలని కోరారు.

## మానవత్వం చాటుకున్న గండ్రపల్లె సేవ ఫౌండేషన్ అధ్యక్షులు గాదె ప్రభాకర్ పటేల్

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామంలో ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ తన వంతు సహకారం అందిస్తున్న గాదె ప్రభాకర్ పటేల్ తన స్వగ్రామంలో గండ్ర సుశీల అకాల మరణం చెందిందని తెలవగానే హుటాహుటిన గ్రామానికి చేరుకొని తనవంతు సహాయంగా మృతురాలి కుటుంబానికి 25 కిలోల బియ్యం అయ్యంగారి అచ్యుత్ రావు నగదు 2000 రూపాయలు తన భర్త రాజేశ్వర రావుకి అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమంలో తన వంతు సేవలందిస్తున్న గాదె ప్రభాకర్ పటేల్ ని అభినందిస్తూ ఆనంద వ్యక్తం చేశారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపెల్లి గ్రామంలో ఈరోజు మాజీ ప్రధానమంత్రి కాంగ్రెస్ అధినేత స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల, పూలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులు తూముల శ్రీనివాస్ నాయి, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి రావుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేతగా, భారతదేశ ఆరవ ప్రధానమంత్రిగా దేశానికి సేవ చేయడం జరిగింది,అయిన కంప్యూటర్, టెలి కమ్యూనికేషన్, నైపుణ్యత గల సంస్కరణలు ప్రవేశపెట్టడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు ఎండి జాఫర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చరణ్ కుమార్, మహిళా కమిటీ అధ్య క్షులు అంజలి, మండల నాయకులు ఉపాధ్యక్షులు బుర్ర కనుకయ్య గౌడ్ , ప్రధాన కార్యదర్శి గుంటి శ్రీనివాస్, కార్యదర్శి జేజేల సంపత్, అధికార ప్రతినిధి తాళ్లపల్లి కిరణ్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ నాంపల్లి అంజయ్య, నాయకులు కొయ్యడ సమ్మయ్య గౌడ్, బోయిని ఎల్లయ్య,సాన కొండ సంపత్, పోతుగంటి శ్రీనివాస్,రాయబారం రమేష్,ఎండి బషీర్, గోల్లె చంద్రయ్య,కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య, వీణవంక**

ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని రైతులను మోసం చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వీణవంక మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డు అంటూ కొర్రీలు పెడుతూ 50 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని మండిపడ్డారు. వెంటనే మిగిలిన రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా పూర్తిగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులు, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామిడి ఆదిరెడ్డి, పెద్ది మల్లారెడ్డి, డాక్టర్ నరసింహ రాజు, ఉప్పల రఘు, మడుగురి సమ్మిరెడ్డి, బత్తి నరేష్ గౌడ్, తిరుపతి రెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ప్రజలకు అండగా ఉంటా....!

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



నన్ను నమ్మి ఎన్నుకున్న ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా ఆదుకోవడానికి అండగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో పలు వార్డుల్లో వివిధ కారణాలు వల్ల అనారోగ్యంతో చికిత్స పొందిన బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుల ఇంటికి నేరుగా వెళ్లి వారికి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాకుండా అనారోగ్యంతో బాధపడుతున్న వారందరికి ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులతో సంబంధం లేకుండా ఎక్కడైనా సరే పూర్తిస్థాయిలో ఉచిత వైద్యాన్ని అందిస్తే బాగుంటుందని అన్నారు. ప్రజలు అనారోగ్య సమస్యలపై చికిత్స నిమిత్తం వెళ్లాల్సి వచ్చినప్పుడు తమ దృష్టికి తీసుకొని రావాలని, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు. అలాగే హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరత ఉందని, వెంటనే పూర్తిస్థాయి సిబ్బందిని ఆసుపత్రిలో కేటాయించాలని అన్నారు. ఎమ్మెల్యే దంపతులు శాలిని – కౌశిక్ రెడ్డిలు స్వయంగా గడపగడపకు తిరుగుతూ 59 చెక్కులు 14,1000 పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాధ ముత్యం రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కేసిరెడ్డి లావణ్య, కల్లేపల్లి రమాదేవి, గందె శ్రీనివాస్, మొలుగు పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోజురోజుకి మహిళల పై అఘాయిత్యాలు పెరుగుతున్నాయి

**సూర్య, వీణవంక**



నిర్భయ చట్టం 2013 లాంటి కఠినమైన చట్టాలు వచ్చిన భారతదేశంలో రేప్ కేసులు, మహిళల పైన రోజురోజుకి అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని తాళ్లపెల్లి కుమారస్వామి (మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ కాకతీయ యూనివర్సిటీ) పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 2012 ఢిల్లీ గ్యాంగ్ రేప్ కేసు, అలాగే హైదరాబాద్ వెటర్నరీ డాక్టర్ దిశ, కోల్ కత్తా డాక్టర్ పైన జరిగిన అత్యాచారం, హత్య అత్యంత తీవ్రమైన సమాజమే తలదించుకునే సంఘటనలు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రజల్లో విస్తృతమైన ఆగ్రహాన్ని రేకెత్తిస్తున్నాయని అన్నారు. లైంగిక నేరస్థులకు కఠిన శిక్షలు విధించాలనే ధర్నాలు, రాస్తారోకోలు డిమాండ్లను వస్తున్నాయి అయినా లైంగిక దాడులు అత్యాచారాలు ఆగడం లేదని అన్నారు. ఇలాంటి సంఘటనలు గురించి సమాజంలో తల్లిదండ్రులు, మేధావులు, ప్రభుత్వం న్యాయస్థానాలు ఆలోచించాలి పిల్లలని విద్యార్థి దశ నుంచి మంచి కుటుంబ ఉన్నత విలువలను తన తోటి మహిళలకు గౌరవం ఇచ్చే మానవీయ సంబంధాలు సోదరీ, సోదరీమణుల సంబంధాలు, సమాజంలోని సంస్కృతి తల్లిదండ్రులు తమ పిల్లలకు, పురుషులకి నేర్పించాలని డిమాండ్ చేశారు. మహిళలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలియజేయాలని, ప్రస్తుత సమాజంలో ఎలా వారికి వారే కరాటే, సెల్ఫ్ డిఫెన్స్ చేసుకునే విధంగా ప్రోత్సహించాలని అన్నారు.

## బొమ్మకల్ లో క్రికెట్ టోర్నీ ప్రారంభం

**- టోర్నీని ప్రారంభించిన పురుమళ్ళ శ్రీనివాస్**

**సూర్య కొత్తపల్లి / కరీంనగర్ రూరల్**



కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలో మిల్క్ నూరి సత్తయ్య స్మారకార్థం నిర్వహిస్తున్న బొమ్మకల్ గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంటును కరీంనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్చార్జి పురుమళ్ళ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు సోదర భావాన్ని పెంపొందిస్తాయని ప్రతి ఒక్కరు క్రీడలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య ధర్మపురి:**



మాజీ భారత ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ జన్మదినాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. రాజీవ్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్థానిక నంది కూడలిలో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, చిల్ముల లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్, అశెట్టి శ్రీనివాస్, సుముఖ్, మొగిలి, సాగర్, షౌకత్, పోచన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## - మర్తనపేట ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్యకోనరావుపేట**

కోనరావుపేట మండలం మర్తనపేట ప్రాథమిక పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు.నేరుగా తరగతి గదిలోకి వెళ్లి పాఠ్యాంశాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.అనంతరం ఆఫీస్ కార్యాలయంలో హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేసి, ఎందరు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారని, 25 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఈ రోజు హెచ్ఎం సెలవులో ఉన్నారని, 13 మంది విద్యార్థులు స్కూల్ కు వచ్చారని కలెక్టర్ దృష్టికి ఉపాధ్యాయుడు తీసుకెళ్లారు. అనంతరం మధ్యాహ్నం భోజనం తయారు చేసే గదిని పరిశీలించి, నిర్వాహకురాలితో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. గదిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి సబ్జెక్టు పై అవగాహన వచ్చేలా బోధించాలని, ప్రతి ఒక్కరిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, చదవడం, రాయడం, మ్యాథ్స్, ఇంగ్లీష్ అంశాల్లో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఇక్కడ పాఠశాల ఉపాధ్యాయుడు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# గురుకుల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



బద్దెనపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంటనే సస్పెండ్ చేయాలని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్ కన్వీనర్ మారలేని రంజిత్ కుమార్ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం బద్దె నపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రాఖీ పౌర్ణమి సందర్భంగా తోబుట్టువులకు రాఖీ కట్టనివ్వకుండా ప్రిన్సిపాల్ విద్యార్థుల పట్ల కర్కశంగా వ్యవహరించారని,ఇక్కడ చదువుతున్న విద్యార్థినులతో రాఖి పండుగ రోజున రాఖీలు కట్టించుకోవడానికి వచ్చినటువంటి తల్లిదండ్రులు కుటుంబ సమేతంగా వచ్చిన వారిని లోపలికి రానివ్వకుండా ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అడ్డుకున్నారని అన్నారు.చేసేది ఏమీ లేక అన్నదమ్ములకు అక్కాచెల్లెళ్లు కిటికీలోంచి రాఖీలు కట్టారని అన్నారు. తల్లితండ్రులు,పిల్లలతో రక్షా బంధన్ చేసుకోలేక బాధతో ఇంటికి వెళ్లిపోవడం జరిగిందని అన్నారు.పండగ రోజున తల్లి దండ్రులు,పిల్లల పట్ల కర్కశంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి,లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్,లా ఫోరమ్ కన్వీనర్ సమా నపల్లి ప్రశాంత్,పట్టణ జాయింట్ సెక్రటరీ కాసారపు నితిన్,వైస్ ప్రెసిడెంట్ రుద్రవేణి ధనుష్,వెంకటేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి ఎస్సై డి సుధాకర్

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండేపల్లి చౌరస్తాలో గంజాయి,డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు తంగళ్ళపల్లి ఎస్సై డి సుధాకర్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,గంజాయి,డ్రగ్స్,మద్యం ద్వారా కుటుంబాలు చిన్నాభిన్నం కావడంతో పాటు అనారోగ్యాల బారిన పడతారని,యువత మత్తు పదార్థాలు సేవించి కొన్ని సందర్భాల్లో జైలు పాలు అవుతున్నారని,మద్యం సేవించి వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరుకుతున్నారని, వారికి పరీక్షలు చేయడానికి అనేక పరికరాలు వచ్చాయని రాష్ట్ర ప్రభుత్వం గంజాయి,డ్రగ్స్ పై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటుందని, గ్రామాల్లో గంజాయి వంటివి సాగు చేస్తున్నట్లుగాని, రవాణా చేస్తున్నట్లుగాని, సేవిస్తున్నట్లు గాని, విక్రయిస్తున్నట్లుగాని తెలిస్తే పోలీస్ వారికి 8712656392 ఈ నెంబర్ ద్వారా సమాచారం తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసులు నరేందర్,కార్తీక్, అబ్బాస్,డాగ్ స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కళాకారుల రాష్ట్ర కన్వీనర్ గా యెల్ల పోశెట్టి ఎన్నికపై హర్షం

**సూర్య బోయినపల్లి**



బోయిన్పల్లి మండల సాంస్కృతిక ఆ సంస్థ కార్యవర్గ సమావేశమునకు మండల అధ్యక్షులు మొగులోజీ లక్ష్మీరాజాం అధ్యక్షుడు జరిగిన బస్టాండ్ లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహ సమీపము నందు జరిగిన సమావేశమునకు ముఖ్య అతిథిగా జిల్లా సాంస్కృతిక కళా సంస్థల కార్యదర్శి కనపర్తి హన్మాండ్లు మండల ప్రధాన కార్యదర్శి బిల్లా వెంకట్ నరసయ్య మండల కార్యవర్గ సభ్యులు చిలుముల రమేష్ చారి ,బిల్ల జగ్గయ్య ,నల్లగొండ శ్రీనివాస్, పెరమాండ్ల నారాయణ, సావన పెల్లి లచ్చయ్య ,నక్క మోహన్ తదితరులు కళాకారులు పాల్గొన్నారు. మండల అధ్యక్షులు మొగులోజి లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ కళా సమస్త వ్యవస్థాపక అధ్యక్షులు సేవా రత్న అవార్డు గ్రహీత కళా తపస్వి యెల్ల పోశెట్టి ని తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ గా ఎన్నికైన సందర్భముగా మండల కళాకారులు పక్షాన హర్షం తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు . జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమైక్య సాంస్కృతిక కార్యదర్శి కనపర్తి హనుమాన్లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీమ శ్రీనివాసరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లల్లో సురేందర్ రెడ్డి, టియుఎఫ్ ప్రతినిధి వెంగళ భాస్కర్ రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు కళాభివందనాలు తెలియజేశారు .మండల సాంస్కృతిక ప్రధాన కార్యదర్శి బిల్ల వెంకట్ నరసయ్య మాట్లాడుతూ సమావేశానికి వచ్చిన కళాకారులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.




# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం,కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి,మాజీ ఏఎంసీ చైర్మన్ లింగం రాణి, తంగళ్ళపల్లి మాజీ సర్పంచ్ ఆసాని సత్యనారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు జూపల్లి రాజేశ్వర్ రావు,మోర రాజు,మచ్చ శ్రీనివాస్,రెడ్డి పరశురాములు,సత్తు శ్రీని వాస్ రెడ్డి,మిరాల శ్రీనివాస్ యాదవ్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరేం లో అభివృద్ధి పనులలో పాల్గొనున్న ఎమ్మెల్యే మేడిపల్లి

**సూర్య బోయినపల్లి**



నేడు బోయిన్పల్లి మండలం కోరేం గ్రామంలో బుధవారం ఉదయం 11 :00 గంటలకు మన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కోరెం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రా నూతన భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమములో పాల్గొంటారని బోయిన్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి మీడియాకు తెలిపారు.

# సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే..

## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య బోయినపల్లి**



దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేనని బోయనపల్లి మండలం తడగొండలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుడు దేశానికి అందించిన సేవలను కొనియాడారు. రాజీవ్ గాంధీ దేశ సమగ్రత, సమైక్యత కోసం తన ప్రాణాలనే ధారపోశారని పేర్కొన్నారు. అనంతరం స్తంభంపల్లి లో హై మాస్ లైట్ ప్రారంభించి పాఠశాలలో చేన్నడి రవీందర్ రావు స్మారకార్థం విద్యార్థులకు బెంచిల వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

భారతదేశం కోసం తన ప్రాణాన్ని బలిదానం చేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐటి విప్లవాన్ని భారతదేశానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరు బాలరాజు,జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,వైద్య శివప్రసాద్,మ్యాన ప్రసాద్,ఏళ్లె లక్ష్మీనారాయణ, రాగుల జగన్,సూర దేవరాజు,నీలి రవీందర్,కాసర్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల మండల కేంద్రంలోని ఇందిరా చౌక్ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మానాలలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూమ్ జలపతి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరిక నిర్మూలన, కమ్యూనికేషన్, టెక్నాలజీ రంగాల్లో గట్టి పునాదులు వేశారన్నారు.ఈ కార్యక్రమంలో నాయ కులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె మనోహర్, చెలుకల తిరుపతి, ఎర్రం గంగ నర్సయ్య, కోమ్ము రవీంధర్, జక్కు వంశీ, జక్కు లింగారెడ్డి, మాడిశెట్టి అభి లాష్, యాదయ్య, నర్సరెడ్డి, గండి నారాయణ, పల్లి గంగాధర్, కొమిరే శం కర్, తర్రె లింగం, దయ్యాల శ్రీనివాస్, కట్కూరి దాసు, దాసరి గంగ రాజం, అక్కనపల్లి శ్రీనివాస్, రాజిరెడ్డి, అశోక్, పరంధం లతో పాటు పాల్గొన్నారు.

# చలో హైదరాబాదును విజయవంతం చేయాలి

## - సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి

**సూర్య కోనరావుపేట**



నేడు హైదరాబాదులోని విద్యాశాఖ కమిషన్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు కోనరావుపేట ఎంఈఓ కార్యాలయంలో మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ కు ఇచ్చే ప్రయత్నాన్ని మానుకోవాలని అన్నారు మధ్యాహ్నం భోజనం నిర్వాహకుల పెండింగ్ బిల్లులను వెంటనే అమలు చేయాలన్నారు హైదరాబాదులోని విద్యాశాఖ కమిషన్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కలుషితమవుతున్న భగీరథ నీరు

## -పైపులు పగిలి వృధాగా పోతున్న మంచినీరు... - కలుషిత నీటి సరఫరా

## - నర్మాలలో చర్మవ్యాధులతో ప్రజల అవస్థలు.. - పట్టించుకోని అధికారులు

**సూర్య గంభీరావుపేట**



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ నీళ్లు అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించటంతో కలుషితమవుతున్నాయి. పైప్ లైన్ నిర్మాణంలో జాగ్రత్తలు పాటించకుండా ఇష్టానుసారంగా వేయడంతో పైపులు లీక్ అవుతున్నాయి. లీకైనా ప్రదేశంలో మురుగునీరు చేరి మంచినీళ్లు కలుషితమవుతున్నాయి. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా గ్రామ పంచాయతీలకు కలుషిత నీరు సరఫరా అవుతోంది. కొన్ని నెలల నుంచి రంగు మారిన నీరు సరాపర అవుతున్న ఎవరు పట్టించుకోవడం లేదు. మిషన్ భగీరథ తాగునీటి సరఫరా కోసం ప్రత్యేక అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఉన్నప్పటికీ ఏలాంటి ప్రయోజనం లేకుండా పోతుంది. క్లోరినేన్ చేసిన శుద్ధ నీటిని అందిస్తున్నామని అధికారులు చెబుతున్న అది ఆచరణలో సాధ్యం కావడం లేదు. పంచాయతీ అధికారులు మిషన్ భగీరథ,ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారుల మధ్య సమన్వయం కొరవడటంతో సమస్య పరిష్కారం కావడం లేదని కిందిస్థాయి సిబ్బంది వాపోతున్నారు. పగిలిన పైపులు మరమ్మతులు చేయకపోవడంతో కలుషిత నీరు సరాపరా అవుతున్నట్లు తెలుస్తోంది. వర్షాకాలం కావడంతో కలుషిత నీరు రావడం వలన చర్మవ్యాధులు బారినపడి రోగాల పాలవుతున్నామని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పంచాయతీ, మిషన్ భగీరథ అధికారుల్లో చలనం లేదు. ఇకనైనా అధికారులు స్పందించి లీకేజీలకు మరమ్మతులు చేసి,క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

**-అధికారులు నిర్లక్ష్యం విడాలి...**



గ్రామంలో చాలారోజులనుండి కలుషిత, రంగు మారిన నీరు వస్తుంది. భగీరథ నీటి పైపులు లికేజి అయి నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.చాలా సార్లు అధికారుల దృష్టికి సమస్య ను తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదు.కలుషిత నీటి తో చర్మ వ్యాధులు వస్తున్నాయి.వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు రోగాల బారిన పడక ముందే అధికారులు నిర్లక్ష్యం వీడి లికేజి కి మరమ్మతులు చేయాలి...

**-తోట్ల మల్లేష్ యాదవ్, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు, నర్మాల**

## మోగనున్న పంచాయతీ ఎన్నికల నగారా

**సూర్య జూలపల్లి**



పంచాయతీ ఎన్నికలు నగారా మోగనుంది. స్థానిక ఎన్నికల నిర్వహా ణపై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం ఇన్చార్జ్ తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీఓ,ఏపీఓ ఆధ్వర్యంలో ఎన్నికలకు ఓటర్ జాబితా వార్డుల విభజన తదితర అంశాలపై గ్రామస్థాయి అధికారులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నిర్వహణలో ప్రధాన మైన వార్డుల విభజనపై అధికారులు దృష్టి సారించారు. అన్ని గ్రామ పంచా యతీల్లో వార్డుల వారీగా ఓటరు జాబితాను తయారు చేయడానికి ఇటీ వల జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఓటరు జాబితా ఆధారంగా వార్డుల విభజన చేయా లని ప్రభుత్వం నిర్ణయించింది. వార్డుల విభజన,పంచాయతీ ఓటరు లిస్ట్‌లో కుటుంబ సభ్యులంతా ఒకే వరుస క్రమంలో ఉండేలా చూసుకోవాలని పం చాయతీ కార్యదర్శులు, బిఎల్వోలు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ కం ప్యూటర్ ఆపరేటర్లకు,కారోబార్లకు మండల అధికారులు సూచించారు.

**పాత రిజర్వేషన్ల ప్రకారంగానే ఎన్నికలు..**

ఇప్పుడున్న రిజర్వేషన్ల ప్రకారంగానే ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లనుంది. కొత్త రిజర్వేషన్ల ప్రక్రియకు అనేక సమస్యలు అడొస్తున్నాయి. ఇప్పటికే ప్రత్యేకాధికారుల పాలన ముగిసింది. మరింత ఆలస్యమైతే కేంద్రం నిధులు రాకుండపోయే ప్రమాదం ఉంది. మరోవైపు బీసీ కులగణన అనేది సుదీర్ఘ ప్రక్రియ. కాబట్టి పాత రిజర్వేషన్లనే కొనసాగించాలని ప్రభుత్వం భావిస్తోందని అధికారులు చెబుతున్నారు.

## డాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

**- ప్రజలకు ఇబ్బంది కలుగకుండా డాక్టర్లు వైద్య సేవలు అందించాలి**

**- ప్రభుత్వ ఆస్పత్రులలో అందుబాటులో ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.**

**సూర్య జగిత్యాల**



ప్రజలకు ఇబ్బంది కలుగకుండా డాక్టర్లు వైద్య సేవలు అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ జిల్లాలోని వైద్యులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేంట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో డాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని మొత్తం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎంత మంది డాక్టర్లు ఉన్నారు, డిప్యుటేషన్ పై ఎంత మంది డాక్టర్లు ఉన్నారు, వైద్యం చేసే డాక్టర్ల కు బదులుగా వారు సెలవులో ఉన్నప్పుడు మెడికల్ కాలేజీలో ఉన్న ప్రొఫెసర్ లను ఎలా కేటాయిస్తారంటూ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఆసుపత్రిలో డాక్టర్లు లేకుండా నర్సులు ఎలా ట్రీట్ మెంట్ ఇస్తారు అని అడిగారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా సెలవులో వెళ్లిన డాక్టర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాళ్ళకి షిఫ్ట్స్ ఉన్నాయా, రోస్టర్ ఉందా , మార్నింగ్ షిఫ్ట్ చేసి వెళ్లిన డాక్టర్ మళ్ళీ వచ్చేది మీకు ఎలా తెలుస్తుంది అని కలెక్టర్ ప్రశ్నించారు. బయోమెట్రిక్ లో వేలిముద్రలు వేస్తే డాక్టర్లు వస్తున్నారా లేదా అని తెలుస్తుందని, ఆబ్సెంట్ లో ఉన్నారా లేదా అబ్సకాండింగ్ లో ఉన్నారా మొత్తం సమాచారం తెలుస్తుందని పేర్కొన్నారు. వాళ్ళు ఎటువంటి వైద్య సేవలు అందిస్తారని అడిగి తెలుసుకున్నారు. ఎం సి హెచ్ కు సంబంధించి వాట్సాప్ గ్రూప్ ఉందని ఏ రోజు కు సంబంధించి ఆ రోజు డాక్టర్ల షెడ్యూల్ గ్రూప్ లో వస్తుందని దాని ప్రకారం డ్యూటీలో ఉన్నది లేనిది చెక్ చేస్తామని డాక్టర్లు వివరించారు. అదే విధంగా కంటిన్యూ గా ఆబ్సెంట్ వస్తే దాదాపు 6 నెలలుగా సెలవులో ఉంటే వారికి జీతాలు చెల్లిస్తారా అని కలెక్టర్ అడిగారు. లీవ్ అప్లికేషన్ ప్రాసెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఇబ్బంది పడకుండా డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా ఎలా ఆబ్సెంట్ ని కంట్రోల్ చేయాలి అని పేర్కొన్నారు. సమాచారం ఇవ్వకుండా అందుబాటులో లేని డాక్టర్లను సస్పెండ్ చేయడం పెద్ద విషయం కాదని తెలిపారు. ఒక వారం రోజులు ఆబ్సెంట్ ఉంటే మెమో ఇచ్చి ఆబ్సెంట్ ఉన్న రోజు జీతం కట్ చేయాలని సూచించారు. అనంతరం ఆసుపత్రికి కావలసిన సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. డెలివరీ అయిన బాలింతలను వార్డుకు తీసుకువెళ్లాలంటే ర్యాంపు మాత్రమే ఉందని లిఫ్ట్ లేదని దానివల్ల ఇబ్బందులు పడుతున్నారని వైద్యులు తెలిపారు. అలాగే దగ్గరలో ఒక బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయాలని కోరారు. జి జి హెచ్ లో ఆక్సీజన్ అవసరం ఉందని, ప్రస్తుతం ఆక్సిజన్ లు రిపేర్ లో ఉన్నాయని, మాతా శిశు హాస్పిటల్ ఆక్సిజన్ ప్లాంట్ సంక్షన్ అయింది, అది ఇన్స్టాలేషన్ ప్రాసెస్ లో ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి యం. డి.సమీయొద్దీన్, వైద్యాధికారులు, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించుటకు

# రాజకీయ పార్టీలు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలో పారదర్శకంగా ఓటరు జాబితా 2025 రూపొందించుటకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితా కీలకం అని, బి ఎల్ ఓ లు, బి ఎల్ ఏ ల సహకారంతో తప్పులు లేని పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించాలని అన్నారు.బీ ఎల్ ఓ లు అప్ ద్వారా ఓటర్ నమోదు కు ప్రాధాన్యత ఇవ్వాలి అని అన్నారు.అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద రాజకీయ నాయకుల సహకారంతో బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకొని వారి సహకారంతో బియల్ఓ ల ద్వారా పక్కా ఓటరు జాబితాను రూపొందించ ాలన్నారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఓటర్లు, చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబ సభ్యులను సంప్రదించి పేర్లను తొలగించాలని సూచించారు. పక్కా ఓటర్ జాబితా రూపకల్ప నకు గాను బి ఎల్ ఓ లు, బి ఎల్ ఏ లు తరచుగా సమావేశాలు నిర్వహించుకొని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి బి ఎల్ ఓ తన వద్ద ఫామ్ - 6,7,8 అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. జనవరి 1, 2025 ప్రామాణికంగా ఓటర్ జాబితా సవరణ 2025 కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా జిల్లా యంత్రా ంగానికి సహకరించాలని తెలిపారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు, నవంబర్ 28, 2024 వరకు సదరు జాబితా పై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, రెండు శనివారాలు, ఆదివారాలు ప్రత్యేక క్యాంపులు నిర్వహించ నున్నట్లు తెలిపారు. డిసెంబర్ 24, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, జనవరి 6, 2025 న తుది ఓటరు జాబితాను రుపోందించడం జరుగుతుంద న్నారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18, 2024 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తిరుగుతూ ఓటరు ధృవీకరణ చేపట్టాలని, ఓటరు జాబితాలో అవస రమైన చోట పాత ఫోటోలను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేస్తారని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని అన్నారు. %వా%ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరిస్తున్నట్లు ఆదేశించారు.ఓటర్ జాబితాలో ఉన్న మల్టీ ఎంట్రీలను తొలగించాలని, అదేవిధంగా ఓటర్ కార్డు పై ఉన్న పొరపాట్లు పరిష్కరించుటకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డిఓ మహేశ్వర్,ఐఎన్ సి నుండి మోహన చారీ, నాంపల్లి శ్రీనివాస్, రాజేందర్, శ్రీనివాస్, సయ్యద్ బర్కత్ అలీ, ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అంతా భోగస్.... 70 శాతం రుణమాఫీ జరగనేలేదు

**- విగ్రహాల లొల్లితో ప్రజలకు ఒరిగేదేముంది? - కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



'రుణమాఫీ అంతా భోగస్. 70 శాతం రుణమాఫీ జరగనేలేదు. రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ముంటే రుణమాఫీపై శ్వేత పత్రం విడుదల చేయాలి"అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ వద్ద మీడియాతో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ రుణమాఫీ అంతా భోగస్. 70 శాతం మంది రైతులకు రుణమాఫీ జరగనేలేదు. దీనికి ప్రభుత్వం నుండి సమాధానం లేదు. వాళ్లకు నిజంగా చిత్తుశుద్ధి ఉంటే శ్వేత పత్రం విడుదల చేయాలి. ఎంత మంది రైతులు రుణం తీసుకున్నారు? ఎంత డబ్బు అప్పు తీసుకున్నరు? ప్రభుత్వం ఎంత మాఫీ చేసిందో గణంకాలతోసహా శ్వేత పత్రం విడుదల చేయండి. అంతే తప్ప అబద్దాలతో రైతులను మోసం చేయొద్దని కోరుతున్నా. మీరు నిజంగా రుణమాఫీ చేస్తే రైతులు రొడ్డెక్కి ఎందుకు ఆందోళన చేస్తున్నరు? అని ప్రశ్నించారు.రైతులకు భరోసా రాలేదు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వలే. మహిళలకు తులం బంగారం, నెలకు రూ.2500 లు ఇవ్వలేదు. ఇవన్నీ అడుగుతుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చర్చను దారి మళ్లించేందుకు రాజీవ్ విగ్రహంపై సవాళ్లు, ప్రతివాళ్లు విసరుకుంటున్నరు. ఇప్పుడు చర్చ జరగాల్సింది విగ్రహాల గురించి కాదు... 6 గ్యారంటీలపైనే చర్చ జరగాలి. వీటిపై దారి మళ్లిస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు పుట్టగతులుండవు అని అన్నారు.

# దళిత మహిళా కార్మికురాలపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

## -దాడి పై సిపిఐ, ఏఐటియుసి ముఖ్య నేతలు స్పందించకపోవడం బాధాకరం -ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి సంస్థ ఆర్జీ-1 ఏరియాలో పనిచేస్తున్న దళిత మహిళా కార్మికురాలు జనగామ స్వప్న పై దాడి చేసిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్ర కమిటీ కార్యదర్శి మడ్డి ఎల్లయ్య అతని అనుచరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు తోపాటు హత్యాయత్నం కేసు నమోదు చేసి వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, కేంద్ర కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ మాట్లాడుతూ సింగరేణి కార్మికులు వారి కుటుంబాలలో ఏఐటీయూసీ యూనియన్ పట్ల ఒక మంచి భావన ఉందని, మడ్డి ఎల్లయ్య లాంటి నాయకుల చర్యల వల్ల యూనియన్ పరువు బజారున పడడమే కాకుండా, కార్మికులు వారి కుటుంబాల్లో ఒక భయానక వాతావరణాన్ని సృష్టిస్తుందని అన్నారు. యూనియన్ కు



సంబంధించి ఒక ఉన్నతమైన హోదాలో ఉన్న నాయకుడు కారణాలు ఏవైనా దళిత మహిళపై దాడి చేయడమే కాకుండా, కులం పేరుతో దూషించి రక్తం వచ్చేటట్టు కొట్టడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మడ్డి ఎల్లయ్య, అతని కుటుంబ సభ్యులు, అనుచరులు చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడం వాట్సాప్ గ్రూపు లలో స్వప్న పై తప్పుడు ఆరోపణలు చేపిస్తూ తప్పు మీద తప్పు చేస్తున్నాడని, ఎల్లయ్య తను చేసిన తప్పును ఒప్పుకొని చట్టపరిధిలో శిక్ష అనుభవించాలని, తప్పించుకోవాలని చూస్తే దళితులందరూ ఏకమై ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ పార్టీ, ఏఐటీయూసీ యూనియన్ పట్ల ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘానికి అపారమైన గౌరవం ఉన్నప్పటికీ మడ్డి ఎల్లయ్య తన అనుచరులు దళిత మహిళ కార్మికురాలు పై చేసిన దాడి నేపథ్యంలో ఆ గౌరవాన్ని కోల్పోయారని, ఇంత పెద్ద ఘటన జరిగినప్పటికీ సిపిఐ రాష్ట్ర అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు, ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య కనీసం స్పందించకపోవడం పట్ల వారికి దళితుల పట్ల ఉన్న గౌరవం ప్రస్ఫుటం అవుతుందని అన్నారు. తనకు సీతారామయ్య అండదండలు పుష్కలంగా ఉన్నాయనే ఒకే ఒక్క కారణంతో మడ్డి ఎల్లయ్య రామగుండం ఏరియాలో ఏం చేసినా చెల్లుతుందనే ధీమాలో ఉన్నాడని పలువురు కార్మికులు తమ దృష్టికి తీసుకువచ్చారని, ఇదే నిజమైతే ఆ పార్టీకి, యూనియన్ కు దళితుల నుంచి వ్యతిరేకత తప్పదని మరో మారు హెచ్చరించారు. ఇప్పటికైనా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధినాయకత్వం స్పందించి మడ్డి ఎల్లయ్య పై యూనియన్ పరంగా చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య నేతలు డిమాండ్ చేశారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో ఆ సంఘం జిల్లా కో-కన్వీనర్ గద్దల శశిభూషణ్, కలువల సంజీవ్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, కో కన్వీనర్ గొర్రె నర్సింగరావు, మేకల సురేష్, బూడిద సమ్మయ్య, పెరిక రవి, జనగామ రాజలింగు, మురళి తదితరులు పాల్గొన్నారు.




## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య ముత్తారం**

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ముత్తారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ముత్తారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, మాజీ యూత్ అధ్యక్షుడు బియ్యని శివకుమార్ మాట్లాడుతూ దేశ ప్రజల శ్రేయస్సు కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయని నాయకుడు రాజీవ్ గాంధీ అని, నేడు ప్రపంచ దేశాలతో సమానంగా భారత దేశం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ టెలికమ్యూనికేషన్స్ భారతదేశం సాంకేత రంగం ఇంతగా అభివృద్ధి చెందడంలో రాజీవ్ గాంధీ తీసుకున్న విప్లవాత్మకమైన నిర్ణయాలే కారణమని అన్నారు. దేశ చరిత్రలో స్థానిక సంస్థలకు నేరుగా నిధులు కేటాయించి గ్రామ పంచాయతీల అభివృద్ధి చెందడంలో కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. భారత రత్న రాజీవ్ గాంధీ సేవలు భారత దేశ యువతకు ఆదర్శమని అన్నారు. తన నిర్ణయాలను నిర్భయంగా వెల్లడించేవారని దేశ రాజకీయాల్లో యువతను ప్రోత్సహిస్తూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు హక్కును ప్రారంభించారని ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూటి రఫీ, అనుము సమ్మయ్య, దాసరి చంద్రమౌళి, మల్యాల శంకర్, అనుము రామస్వామి, జక్కుల రమేష్, కోల విజయ్, వెల్మరెడ్డి సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వీరగోని అంజి, అనుము ప్రశాంత్, సింగనవేన సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

## విధులలో చేరిన సింగరేణి ఫారెస్ట్ అధికారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణిలో పనిచేస్తున్న ఫారెస్ట్ విభాగం అధికారులు మంగళవారం విధులలో చేరారు. ఆర్జీ-3 నుండి ఆర్జీ-1 కు బదిలీపై వెళ్లిన డీజీఎం బానోత్ కర్ణ నాయక్, ఆర్జీ-1 జీఎం డీ. లలిత్ కుమార్ ను కలిసి విధులలో చేరారు. కొత్తగూడెం కార్పొరేట్ నుండి ఆర్జీ-3 కి బదిలీపై వచ్చినా బి.కళ్యాణ్, జీఎం నరేంద్ర సుధాకర్ రావు ను కలిసి విధులలో చేరారు.



## సుల్తానాబాద్ కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య - సుల్తానాబాద్**

గతంలో తనపై నమోదైన కేసులకు సంబంధించి పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మంగళవారం సుల్తానాబాద్ కోర్టుకు హాజరయ్యారు. 2016 లో పెద్దపెల్లి నియోజకవర్గంలో రైతులకు సాగునీరు అందక వారి పంటలు నష్టపోతున్న సందర్భంగా కాలువ నీరు అందించి వారి పంటలను కాపాడాలని విజయ రమణారావు ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు నిర్వహించి ఎస్సారెస్పీ సుల్తానాబాద్ కార్యాలయాన్ని ముట్టడించారు. రైతుల కోసం రాస్తారోకోలు , ఆఫీసు ల ముట్టడి, సాగు నీటి విడుదల కోసం గేట్లు ఎత్తివేత లాంటి అనేక పోరాటాలు ఆందోళనలు చేసి రైతులకు సకాలంలో సాగునీరు అందేలా కృషి చేసి వారి పంటలను కాపాడిన విజయ రమణారావు తో పాటు ఆయన అనుచరులపై అప్పట్లో పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇందులో భాగంగా అట్టి కేసులకు సంబంధించి మంగళవారం సుల్తానాబాద్ కోర్టులో వాయిదా ఉండడంతో ఆయన సుల్తానాబాద్ కోర్టుకు హాజరయ్యారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు , సింగిల్ విండో ప్రెసిడెంట్ శ్రీగిరి శ్రీనివాస్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్,మండల అధ్యక్షుడు చీలుక సతీష్, కుమార్ కిషోర్,జానీ, గరిగే శ్రీనివాస్, రఫీక్ లతో పాటు పలువురు న్యాయవాదులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన న్యాయవాదులు

**సూర్య - సుల్తానాబాద్**



కేసు వాయిదా నిమిత్తం మంగళవారం సుల్తానాబాద్ కోర్టుకు హాజరైన పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావును బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ రమణారావు న్యాయవాదులతో కాసేపు ముచ్చటించారు. న్యాయవాదుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆవుల లక్ష్మీరాజం, బాలకిషన్ ప్రసాద్, వొడ్నాల రవీందర్, సామల రాజేంద్రప్రసాద్, దూడం ఆంజనేయులు తోపాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న సింగరేణి రిటైర్డ్ కార్మికుడు 'కట్కూరి'

### -దొరికిన బంగారం తిరిగి అప్పగింత

**సూర్య, సెంటినరీ కాలనీ**



మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి కార్మికుడు కట్కూరి శంకరయ్య ప్రస్తుతం సెంటినరీ కాలనీలోని శ్రీ కోదండ రామాలయం,షిరిడి సాయిబాబా ఆలయంలో సేవకునిగా ఉంటున్నాడు. ఈ తరుణంలో రోజువారి దినచర్యలో భాగంగా మంగళవారం సాయిబాబా, రామాలయం నుండి రత్నాపూర్ లోని తన ఇంటికి వెళ్లే క్రమంలో పన్నూరు ప్రధాన చౌరస్తాలో అతనికి ఒక బంగారు కడియం దొరికింది. దీని విలువ సుమారుగా రూ.80 వేలు ఉంటుంది. దీనిని తీసుకుని అతను తన ఇంటికి వెళ్ళాడు. బంగారం పోయిన స్థలంలో బాధితులైన సెంటినరీ కాలనీ నివాసులు బాధతో బంగారం పడిపోయిన చోట బంగారం వెతుకుతుండగా, అక్కడే ఉన్నటువంటి ముత్తారం మండలానికి చెందిన గుడికందుల విజ్జన్న వారిని పిలిచి పలానా వాళ్లకి మీ బంగారం దొరికింది అని వాళ్ల అడ్రస్ చెప్పాడు. అడ్రస్ తెలుసుకున్న బాధితుల తరుపున వార్త రిపోర్టరు నెరేళ్ల. ప్రదీప్ సహకారంతో వారి ఇంటికి వెళ్లగా, ఏ మాత్రం ఆలోచించకుండా వెంటనే తన జేబులో నుంచి బంగారు కడియం వారికి ఇచ్చాడు. దీంతో వారు ఈ రోజుల్లో కూడా ఇలాంటి నిజాయితీపరులు ఉండటాన్ని అభినందిస్తూ చాలా సంతోషం వ్యక్తం చేశారు.

## టీబీజీకేఎస్ నాయకుని పరామర్శ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రత్నాపూర్ గ్రామానికి చెందిన టీబీజీకేఎస్ నాయకుడు వెగోళపు మల్లయ్య ను సోమవారం రాత్రి పలువురు నాయకులు పరామర్శించారు. ఆయనకు ఇటీవల మోకాలు శాస్త్ర చికిత్స జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, మాజీ వార్డ్ సభ్యులు బొంగురాల రావి, వివిధ యూనియన్ నాయకులు ఉయ్యాల కుమారస్వామి, పీవీ గౌడ్,వేముల రవి శంకర్, మడ్డి రాజుకుమార్, గండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పై దరఖాస్తులు స్వీకరించిన వ్యవసాయ అధికారి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో రుణమాఫీ పై మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ దరఖాస్తులు స్వీకరించారు. మంగళవారం రత్నాపూర్, సుందిళ్ళ,ఆదివారం పేట రైతు వేదికలో రుణమాఫీ కాని వారి వివరాలతో కూడిన దరఖాస్తులను రైతులు అందించారు. 98 గ్రీవెన్స్ దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని వ్యవసాయ అధికారి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ గుడికందుల. అరవింద్,నవీన్,మౌనిక పాల్గొన్నారు.

## ఆర్జీ-3 పర్సనల్ విభాగం అధిపతిగా సుదర్శనం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 అధికార ప్రతినిధిగా, పర్సనల్ విభాగం అధిపతిగా బి.సుదర్శనం మంగళవారం విధులలో చేరారు. ఆయన శ్రీరాంపూర్ డివిజన్ సూపర్ బజార్ అధిపతిగా పనిచేశారు. బదిలీపై ఈ డివిజన్ కు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్జీ-3జీఎం నరేంద్ర సుధాకర్ రావును మర్యాదపూర్వక కలిసి విధులలో చేరారు. పర్స నల్ డిపార్ట్ మెంట్ అధికారులు గుర్రం శ్రీహరి, ఎండీ. మతిన్ హుస్సేన్,వడ్లకొండ సునీల్ ప్రసాద్ లు,సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస ఆదేశాల మేరకు రోడ్డు జంక్షన్ల అభివృద్ధి, ప్రమాదాల నివారణ తదితర అంశాలపై మంగళవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఏసిపి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు సంబంధిత శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రహదారులపై తరచు జరుగుతున్న ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్, థర్మో ప్లాస్టిక్ పెయింటింగ్ లు, సైనేజీ బోర్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ అంతరాయం కలిగే విధంగా రోడ్డు ఆక్రమణ చేసిన వాటిని తొలగించాలని అన్నారు. ఈ సమావేశం లో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, ఆర్. అండ్. బి. జె ఈ నవీన్, హెచ్ కె ఆర్ రోడ్ లైన్స్ మేనేజర్ రామక్రిష్ణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తుల సంరక్షణకు పటిష్ట చర్యలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలి

## - ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ పై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆస్తుల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్ లో ప్రభుత్వ ఆస్తుల సంరక్షణకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ లతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, చెరువు శిఖం భూములు మొదలగు ఆస్తులు అక్రమణలకు గురి కాకుండా సంరక్షించడానికి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ భూములు, చెరువులు, శిఖం భూములు, కుంటలను ఆక్రమణల నుంచి సంరక్షించేందుకు జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ పని చేస్తుందని, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకొని ప్రస్తుతం ఏదైనా నిర్మాణాలు జరుగుతూ ఉంటే



వాటిని తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని శాఖలకు సంబంధించిన ప్రభుత్వ ఆస్తులను పూర్తిస్థాయిలో సంరక్షించాల్సిన బాధ్యత మన పై ఉంటుందని , జిల్లాలోని ప్రభుత్వ ఆస్తులలో వెంటనే బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని చెరువులు కుంటలు నీటి వనరుల ఎఫ్.టీ.ఎల్, బఫర్ జోన్లను నిర్దేశించి వాటిలో ఎలాంటి నిర్మాణాలు జరక్కుండా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియా , ఇతర మాధ్యమాల ద్వారా ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణల పై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, అక్రమ నిర్మాణాలు ఆక్రమణలపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు సకాలంలో స్పందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణల పై ఎవరైనా నేరుగా drope-ddapalli@gmail.com మెయిల్ ఐడీ లేదా ఫోన్ నెంబర్ 9491479020 నందు ఫిర్యాదు నమోదు చేయాలని, వెంటనే అధికారులు స్పందించి సదరు అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.చేతన,పెద్దపల్లి ఆర్డీవో బి.గంగయ్య ,మంథని ఆర్డిఓ, వి.హనీమా నాయక్ ,జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి కే.శ్రీనివాస్, సహాయ సంచాలకులు సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, కలెక్టరేట్ ఈ విభాగం సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థుల కోసం జాతీయ స్కాలర్షిప్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

అర్హులైన దివ్యంగా విద్యార్థులు జాతీయ స్కాలర్షిప్ కోసం సకాలంలో దరఖాస్తులు సమర్పించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మహిళా శిశు దివ్యాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ క్రింద దివ్యాంగుల సాధికారత విభాగం ద్వారా జాతీయ స్కాలర్షిప్ పోర్టల్ నందు దివ్యాంగుల ఉన్నత విద్యకు మూడు రకాల స్కాలర్షిప్ లు అందించడం జరుగుతుందని, 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థులకు ప్రీమెట్రిక్ స్కాలర్షిప్, ఇంటర్ నుంచి పిజి వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్, గ్రాడ్యుయేషన్/పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ లేదా డిప్లమా కోసం టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్షిప్ అందిస్తామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరానికి ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ , టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్షిప్ నూతన లేదా రెన్యువల్ దరఖాస్తులు www.scholorships.gov.in% ýñ<' www.depwd.gov.in వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులు తమ దరఖాస్తులు సమర్పించేందుకు ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ కోసం ఆగస్టు 31 ,2024 వరకు, పోస్ట్ మెట్రిక్ , టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ కోసం అక్టోబర్ 31 ,2024 వరకు గడువు ఉందని , ఇతర వివరాల కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం సమీకృత జిల్లా కలెక్టరేట్ రూమ్ నెంబర్ 114 నందు నేరుగా లేదా సెల్ నెంబర్ 9440852495 నందు సంప్రదించాలని తెలిపారు.

## బదిలీ పై వెళుతున్న ఏఈఓ కు ఘన సన్మానం

**సూర్య, ఎండపల్లి**

ఎండ పల్లి మండలంలో వ్యవసాయ విస్తరణ అధికారిగా గత ఏడు సంవత్సరాల నుండి ఉమ్మడి వెల్గటూర్ మండలం ప్రస్తుత ఎండపల్లి మండలం లోని గొడిశల పేట గ్రామ ఏఈ వో అయ్యోరి వినోద్ బదిలీపై వెళ్లగా రైతు వేదికలో,తాజామాజీ వైస్ ఎంపీపీ ముసుగు కవిత దేవేందర్ రెడ్డి, గొడి షెల పేట తాజా మాజీ సర్పంచ్ మెతుకు స్వరూప స్వామి శాలువాతో సత్కరించి మెమొంటో ప్రధానం చేయడం జరిగింది, అనంతరం ముసుగు కవిత దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ వెల్గటూర్ ఏవో కార్యాలయంలో కానీ అక్కడినుండి గోడిషల పేట రైతువేదికలో రైతులకు పంటలపై వివిధ సూచనలు చేస్తూ అందరి మన్ననలు పొందినందుకుగాను చాలా సంతోషంగా ఉందని అన్నారు ఉద్యోగరీత్యా బదిలీపై వెళ్లడం సాధారణం కనుక ఎక్కడికి వెళ్లినా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నమని తెలిపారు , ఈ కార్యక్రమంలో ముంజంపల్లి మాజి సర్పంచ్ పందిళ్ళ రాజేందర్ రెడ్డి సూరారం మాజి సర్పంచ్ చిన్న రాజయ్య గొడిశలపేట మాజి సర్పంచ్ గోపు పోచయ్య, అరికెళ్ల మహేందర్, మెతుకు రమేష్, గాదం భాస్కర్,పోతు తిరుపతి పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.







## ఆపదలో ఉన్న ఆదుకోండి

**సూర్య,ఎల్లారెడ్డిపేట**

ఉన్న ఊల్లో ఉపాధి లేక 20 ఏళ్ల క్రితం కరీంనగర్ వెళ్ళిన కుటుంబంలో పనిచేసే పెద్దదిక్కు కోల్పోవడం, గ్రామంలో ఉండేందుకు నీడ లేక ఇబ్బందులు పడుతూ దాతల సాయం కోసం ఎదురుచూస్తున్న మానవీయ ఘటన అక్క పెల్లిలో చోటు చేసుకున్నది. అక్కపల్లి కి చెందిన కొంపల్లి భూమయ్య- లక్ష్మీ దంపతులకు ఇద్దరు దివ్యాంగులైన కొడుకులు బుగ్గ రాములు, రాజు, ఒక కూతురు ఎల్లవ్వ ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తరుణంలోనే 25 ఏళ్ల క్రితం కూతురు పెళ్లి చేసి మరింత ఇబ్బందులకు గురయ్యారు. ఇద్దరు కుమారుల్లో చిన్న కుమారుడు రాజు ఇంటర్ పూర్తి చేసి డిగ్రీ చేస్తున్న తరుణంలో సమస్యలు మరింత పెరిగి 20 ఏండ్ల క్రితం బతుకుదెరువు నిమిత్తం కరీంనగర్ వెల్లారు. లక్ష్మీ- భూమయ్య దంపతులు భవన నిర్మాణ కూలీలుగా పని చేస్తున్న సమయంలో చిన్న కుమారుడు కొంత చదువుకున్న వ్యక్తి కావడంతో ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. పెద్ద కుమారుడు కూలీగా వెల్డింగ్ పనులు చేస్తూ జీవనం కొనసాగించేది. అప్పటికే అప్పుల పాలైన కుటుంబం వడ్డీలకు పోను పూట గడుపుకునేందుకు నాన్న ఇబ్బందులు పడ్డారు. ఈ సమయంలోనే పెద్ద కుమారుడు బుగ్గ రాములు, చిన్న కుమారుడు రాజు ఇద్దరు పెళ్లి చేసుకున్నారు. కరోనా సమయంలో తల్లి లక్ష్మి కోవిషీల్డ్ రెండు డోస్ వేసుకోగా అది వికటించి పక్షవాతం రాగా మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. రెండేళ్ల క్రితం భూమయ్య కూడా మృతి చెందడం. ఐదు రోజుల క్రితం కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న రాజు జాండీస్ తో మృతిచెందగా అక్కపల్లికి తీసుకువచ్చారు. అంతక్రియలు చేసేందుకు ఇబ్బందులు పడుతున్న తరుణంలో కుల సంఘ సభ్యులు, బంధువులు తలా కొంతవేసి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఆరేండ్ల క్రితం కన్న ఊర్లో ఉండేందుకు వేసుకున్న రేకుల షెడ్డు గాలివానకు రేకులు ఎగిరిపోవడంతో ప్రస్తుతం ఉండేందుకు నీడ కూడా లేకపోయింది. దీంతో ఏమి చేయాలో తోచని స్థితిలో దాతల సాయం కోసం వేడుకుంటున్నారు. సాయం చేయాలనుకునేవారు ఫోన్ పే నెంబర్ 9948113029కు పంపాలని గ్రామస్తులు కోరారు.

## ఆర్జీ-3 పర్సనల్ విభాగం అధిపతిగా సుదర్శనం

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 అధికార ప్రతినిధిగా, పర్సనల్ విభాగం అధిపతిగా బి.సుదర్శనం మంగళవారం విధులలో చేరారు. ఆయన శ్రీరాంపూర్ డివిజన్ సూపర్ బజార్ అధిపతిగా పనిచేశారు. బదిలీపై ఈ డివిజన్ కు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్జీ-3జీఎం నరేంద్ర సుధాకర్ రావును మర్యాదపూర్వక కలిసి విధులలో చేరారు. పర్స నల్ డిపార్ట్ మెంట్ అధికారులు గుర్రం శ్రీహరి, ఎండీ. మతిన్ హు స్సేన్,వడ్లకొండ సునీల్ ప్రసాద్ లు,సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య మేడిపల్లి/భీమారం**

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి, బీమారం రెండు మండలాలలో మంగళవారం రోజు స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి ల ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మార్గం నర్సారెడ్డి, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి,బీసీ సెల్ ప్రెసిడెంట్ మాదం వినోద్ , ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మ్యాదరి లాజర్,కార్యదర్శి పుప్పాల శ్రీధర్,కిషన్ సెల్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి,అధికార ప్రతినిధి ఏర్రయ్య, నీరటీ మల్లేశం,ఉరుమడ్ల లక్ష్మణ్, బీమారం మండల వైస్ ప్రెసిడెంట్ తోకల నర్సయ్య,పుప్పాల కొమురయ్య,బీసీ సెల్ ప్రెసిడెంట్ ముంజ కిషన్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ దాసరి గణేష్,నాయకులు చెక్క పెల్లి శంకర్,సంజీవ్,బొమ్మేనా ప్రశాంత్,గంగాధర్ గౌడ్,పెద్దిరెడ్డి, స్వామిరెడ్డి, గంగాధర్, రాజారెడ్డి, జీవన్,మధు, రాజేందర్,శంకర్, శ్రీకాంత్,హైమద్,దోనికే గంగాధర్,శ్రీపతి దామోదర్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,జిల్లా రాజు, మారిపెల్లి స్వామి గౌడ్,ఊరుమడ్ల నర్సయ్య,దాసరి శంకర్, ముస్కెం జలంధర్ గౌడ్,రాఘవ్ రెడ్డి,కుంట నారాయణ ప్రణయ్ రెడ్డి, జగపతి రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు మంగళవారం హుజురాబాద్ బస్ డిపో క్రాస్ రోడ్ వద్ద కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ ఈ దేశ అభివృద్ధి కోసం చేసిన అనేక పనులను వారు స్మరించుకున్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను నేటి యువతరం కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఆలేటి సుశీల, తోట రాజేంద్ర ప్రసాద్, విజయ్ కుమార్, మిడిదొడ్డి రాజు, లంకదాసరి లావణ్య, యేముల పుష్పలత, ఎండి. సజ్జు, ఎండి. అఫ్సర్, ఎండి. తౌసిఫ్, కొలిపాక శంకర్, పానుగంటి కిరణ్ రెడ్డి, సందమల్ల బాబు, సమ్మెట సంపత్, సందమల్ల నరేశ్, టేకుల శ్రావణ్, రత్నాకర్ రెడ్డి, రామక్రిష్ణ, కూమార స్వామి, తిరుపతి, విజేందర్, అయిలయ్య, పోచయ్య, మోరె తిరుపతి, కుంట నర్సింహారెడ్డి, గూడూరి స్వామి రెడ్డి, గంట కిరణ్ రెడ్డి, బిఆర్ గౌడ్, దుబాసి బాబు, పుల్ల రాధ, బండారి సదానందం, జుపాక సదానందం, ఎర్ర రవీందర్, ఎర్ర నాగరాజు, జుపాక మల్లీశ్వరి, కడారి తిరుమల, నర్సింగ్, సందీప్, సొల్లు సునీత, కరీమా, రియాజ్, బండ నవీన్, విష్ణు, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై మృతి చెంది ఉన్న కుక్కను తీసివేసిన సీఐ

**సూర్య-గోదావరిఖని:**



స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమీపంలోని రాజీవ్ రహదారి పై మృతి చెంది ఉన్న కుక్క వాహనదారులకు ఇబ్బందికరంగా మారడంతో రామగుండం ట్రాఫిక్ సీఐ పి.రాజేంద్రప్రసాద్ ఆ కుక్కను రోడ్డుపై నుండి స్వయంగా తొలగించారు. అదేవిధంగా ట్రాఫిక్ సీఐ రాజేంద్రప్రసాద్, ఎస్సై హరి శేఖర్ పట్టణంలోని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టి, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను గుర్తించి ఆ వాహనాల యజమానులకు జరిమానా విధించారు.

# భారమవుతున్న వృద్ధాప్యం

## - నిరాదరణకు గురవుతున్న వయోవృద్ధులు - నేడు జాతీయ వృద్ధుల దినోత్సవం

సూర్య జగిత్యాల

వృద్ధాప్యం భారంగా మారుతోంది.అత్యధిక కుటుంబాలలో వయోవృద్ధుల పట్ల ఆదరణ కరువవుతోంది.సమాజంలో చాలా మంది వృద్ధులైన తల్లిదండ్రులు కొడుకుల, కొడళ్ల ఆదరణ లేక జీవితాలను నిస్సారంగా వెళ్లదీస్తున్నారు. వయోవృద్ధులపై వేధింపులు నానాటికి పెరిగిపోతున్నాయి.2006 లోనే వృద్ధుల నిరాదరణలను,వేధింపులపై ఐక్యరాజ్య సమితి సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 21 ని జాతీయ వృద్ధుల దినోత్సవంగా పాటించాలని తీర్మానించింది. ఆస్తులను అమాయకంగా పిల్లలకు, బంధువులకు వారసులకు ఇచ్చేసి వృద్ధులు మోసపోతున్నారు. జగిత్యాల జిల్లాలో రిటైర్డు తహసీల్దార్ ,రెవెన్యూ ఉద్యోగుల మాజీ జిల్లా అధ్యక్షుడు ,ప్రస్తుత టీ పెన్షనర్ల అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ అనే సంస్థను 2016 లో ఏర్పాటు చేసి జిల్లా, డివిజన్, మండల,గ్రామాల్లో తమ సంఘాల ప్రతినిధులతో నిరాదరణకు, వేధింపులకు గురవుతున్న వృద్ధుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు. నేడు జాతీయ వృద్ధుల దినోత్సవం వేడుకలను ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఉన్న అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించి ,సేవలు అందించిన ప్రతినిధులను సన్మానించడానికి ఏర్పాట్లు చేశారు.



**జిల్లాలో వయోవృద్ధులు 96 ,494 మంది వృద్ధులు**

జిల్లాలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ సర్వే ప్రకారం 96 వేల 494 మంది 60 ఏళ్ల పై బడిన వృద్ధులు ఉన్నారని తేలింది.ఇందులో 20 శాతం మంది వృద్ధులు నిరాదరణకు గురవుతుండగా ,26 శాతం మంది వృద్ధులు వివిధ పట్టణాల్లోని, జిల్లాలోని వృద్ధాశ్రమాల్లో ,10 శాతం మంది అనాధాశ్రమాల్లో బతుకులు వెళ్లదీస్తున్నారు. మిగితా 44 శాతం మంది వృద్ధులు మాత్రమే తమ కుమారులు విదేశాలకు వెళ్ళగా వారి స్వంత ఇళ్లలోనే ఉంటుండగా,కొందరు తమ కొడుకులు,కూతుర్లు వేరే పట్టణాల్లో ఉంటుండగా వారి వద్దే జీవనం సాగిస్తున్నారు. తల్లిదండ్రులు మరణిస్తే విదేశాల్లో ఉంటున్న కొడుకులు చివరకు అంత్యక్రియలకు సైతం రాని దయనీయ సంఘటనలు ఉన్నాయి.

**వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం**

తల్లిదండ్రుల,వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ,అన్ని రాష్ట్రాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించింది.వయోవృద్ధులను నిరాదరణకు, వేధింపులకు గురిచేసినా,పోషించక పోయినా పిల్లలకు ఈ చట్టం లో శిక్షలు పడుతాయి. రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు వయోవృద్ధుల చట్టం ట్రిబ్యునల్ చైర్మన్ లు గా,జిల్లా కలెక్టర్ అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు.ఎవరైనా వయోవృద్ధులైన తల్లిదండ్రులు తమను పట్టించుకోవడం లేదని,పోషించక నిరాదరణకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేస్తే 90 రోజుల్లోగా వారి సమస్యలు పరిష్కారం చేస్తారు.ఈ కేసులు ట్రిబ్యునల్ లో వేసుకోవడానికి ఎలాంటి ఫీజులు ఉండవు.

### సీనియర్ సిటిజెన్ల డిమాండ్లను పరిష్కరించాలి

**- హరి ఆశోక్ కుమార్**

అన్ని మున్సిపాలిటీల్లో, మండల కేంద్రాల్లో వృద్ధులకోసం సమీకృత డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. తల్లిదండ్రుల సంరక్షణ చట్టం లో సవరణ బిల్లు 2019 ని కేంద్రప్రభుత్వం పార్లమెంట్ లో పెట్టి ఆమోదింపజేయాలి.జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ట్రిబ్యునల్ చైర్మన్ లు అయిన జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి ఆర్డీవోలు మధుసూదన్,ఆనంద్ కుమార్, శ్రీనివాస్ లు మా అసోసియేషన్ తీసుకెళ్లిన కేసులను సత్వరం పరిష్కరిస్తూ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచారు.జిల్లాలో కోటి రూపాయల నిధులతో ప్రభుత్వం నిర్మిస్తున్న వృద్ధాశ్రమము ఊరట నిచ్చేలా ఉంది.

### తల్లిదండ్రులను విస్మరిస్తే శిక్షార్హులే

**పి.మధుసూదన్, ఆర్డీవో, జగిత్యాల**



వయోవృద్ధులైన తల్లిదండ్రులను విస్మరిస్తే శిక్షార్హులే.చట్టప్రకారం 6 మాసాల వరకు జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే వీలుంది.సీనియర్ సిటిజెన్ల జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆ సంఘ ప్రతినిధులు వయోవృద్ధుల చట్టం పై అవగాహన సదస్సులు,నిరాదరణ కేసుల్లో కౌన్సెలింగులు నిర్వహిస్తూ సహకరిస్తున్నారు.జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో వృద్ధుల సంరక్షణ కేసులు సత్వరం పరిష్కరిస్తూ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నాం.

## సంస్కరణ ల సృష్టికర్త రాజీవ్ గాంధీ

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి**

సూర్య- కోరుట్ల



సంస్కరణ లసృష్టికర్త స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ యువతకు స్పూర్తిదాయకమని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మంగళ వారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ 79 వ జయంతి సందర్భంగా జువారి భవన్లో ఆయన చిత్రపటానికి కృష్ణారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరంకాంగ్రెస్ పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం ల తో కలిసి ఆయన మాట్లాడుతూ అతి పిన్న వయసు లో భారత ప్రధాని పదవి చేపట్టిన మహనీ యులు రాజీవ్ గాంధీ నేడు వారు లేని లోటు దేశంలో స్పష్టంగా కనిపిస్తోంది అన్నారు.వారు ప్రధాని గా ఉన్నప్పుడు ఆయన చేసిన సేవలు దేశాభివృద్ధి లో ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని ఉన్నత వ్యక్తివం, ముఖ్యంగా ముందు చూపు గల దార్శణీకులు అనివ్యవసాయ రంగం లో , బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన నాయకులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన రంగంలో వారి కృషి అభినందనీయం అన్నారు. ఆర్థిక సంస్కరణలు చేసిన ఆర్థిక నిపుణులు రాజీవ్ గాంధీ అనితన చివరి శ్వాస వరకు దేశం కోసం ప్రాణాలు అర్పించిన అవిశ్రాంత ధీరుడు , నిరుపేదలకు అండగా నిలిచిన వీరుడు ,భారత దేశాన్ని ప్రగతి బాటలో నడిపిన ఆజానుబావుడని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు ఓలెపు రాజేష్ ,పురుమడ్ల వెంకటి, మ్యాదరి లక్ష్మణ్, కాశిరెడ్డి వెంకట్రెడ్డి, సోగ్రభి, నేమూరి భూమయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ... సంపూర్ణంగా చేయాలి

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు**

సూర్య, హుజురాబాద్




ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయాలని ప్రస్తుతం రుణమాఫీ సంపూర్ణం కాలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూననేని సాంబశివరావు అన్నారు. మంగళవారం హుజురాబాద్ మధువని గార్డెన్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో కొంత మేర మాట నిలబెట్టుకుంది కానీ అది సంపూర్ణంగా జరగలేదని, ప్రభుత్వం దానిని సరిదిద్దుకోవాలని అన్నారు. గృహ జ్యోతి, ఎల్పిజి గ్యాస్ సబ్సిడీ విషయంలో ప్రజల్లో ఇంకా అనుమానాలు ఉన్నాయని, వాటిని తొలగించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. భవిష్యత్తులో రుణమాఫీ కోసం రైతుల తరఫున సిపిఐ పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

**బిజెపికి పోరాట చరిత్ర లేదు....**

బిజెపి పార్టీకి పోరాట చరిత్ర లేదని, కేవలం మత విద్వేశాలను రెచ్చగొట్టి.... మత అంశాలను ఉసిగొల్పి.... అధికారంలో ఉండాలని చూస్తుందని అన్నారు. టిఆర్ఎస్ నిర్మాణ లోపం వల్ల, బలహీనత వల్ల ప్రజల్లో ఉన్న బావోద్వేగాల మూలంగా పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి సీట్లు వచ్చాయి తప్ప అది దాని బలం కాదని అన్నారు. తెలంగాణలో బిజెపి బలపడకుండా నివారిస్తామని ఆయన అన్నారు. బిజెపి ఎల్లప్పుడు కార్పొరేట్ పక్షాన ఉంటుందన్న విషయం ప్రజలందరూ గుర్తించారని ఆయన అన్నారు. సిపిఐ ఎప్పుడు పోరాటాలను నమ్ముకుంటుంది తప్ప పక్క పార్టీ బలాలను నమ్ముకోదని అన్నారు. తాము ఎవరి ధృతరాష్ట్ర కౌగిలిలో లేమని రాజకీయాల్లో మిత్రులు, శత్రువులు, శాశ్వతం కాదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే

**- వెలిచాల రాజేందర్ రావు**

సూర్య కరీంనగర్ ప్రతినిధి



దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేనని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మంగళవారం పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుడు దేశానికి అందించిన సేవలను వెలిచాల రాజేందర్ రావు కొనియాడారు. రాజీవ్ గాంధీ దేశ సమగ్రత, సమైక్యత కోసం తన ప్రాణాలనే ధారపోశారని పేర్కొన్నారు.సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్, ఇన్ ఫర్ స్ట్రక్చర్ డెవలప్మెంట్, రోదసి, పరిశోధన వంటి రంగాల్లో భారతదేశం ఒక ప్రధాన దేశంగా నిలవడానికి రాజీవ్ గాంధీ చేపట్టిన సంస్కరణలే ముఖ్య కారణమని పేర్కొన్నారు. 42 ఏళ్ల వయసులోనే భారత దేశానికి ప్రధానమంత్రి అయ్యారని, సమకాలీన భారత రాజకీయాలతో పాటు ప్రపంచ రాజకీయాలపై రాజీవ్ గాంధీ లోతైన ముద్రవేశారని కొని ఆడారు. ప్రధానమంత్రిగా భారతదేశానికి కొత్త రూపాన్ని ఇచ్చారని, ఆయన ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు కృషి చేయాలని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని, నిత్యం పేదల సంక్షేమ ధ్యేయంగా పనిచేశారని ఆయన అడుగుజాడల్లో యువత ముందుకు సాగాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.

## ఘనంగా కొంతం జన్మదిన వేడుకలు

సూర్య- కోరుట్ల



కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం జన్మదిన వేడుకలను స్థానిక ఏసుకొని గుట్ట ప్రాంతంలో గల జువ్వాడి భవన్లో కాంగ్రెస్ పార్టీ నేతలుఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగాకేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కొంతం రాజం ను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ ,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నజీముద్దీన్ ,నజ్జు కార్యదర్శి మ్యాకల నర్సయ్య, సహాయ కార్యదర్శి ఎంభేరి సత్యనారాయణ ,కో ఆప్షన్ మెంబెర్ ఓలెపు రాజేష్, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, నేమూరి భూమయ్య, శ్రీరాములు అమరేందర్, తెడ్డు విజయ్ ,సోగ్రాభి ,గడీల అశోక్, సైదుల గంగాధర్ ,మ్యాదరి లక్ష్మణ్ ,మాజీ సర్పంచ్ బొల్లె నరసయ్య ,ఉరుమడ్ల వెంకటి, కాశిరెడ్డి వెంకటరెడ్డి, సమీద్ జక్కుల ప్రసాద్ ,బోలుమల్ల శ్రీనివాస్ ,నేతి శ్రీనివాస్, మొజిబిత్ ,శ్రీకాంత్ ,దండిగ కిషోర్ ,నరహరి ,తదితరులు పాల్గొన్నారు.

## మహిళ డిగ్రీ కళాశాలలో మస్కిటో డే

సూర్య జగిత్యాల



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు 20 మస్కిటో డే ను పురస్కరించుకొని మంగళవారం విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మలేరియా వ్యాప్తిలో ఆడ అనాఫిలిస్ దోమ ప్రమేయంను 1897 లో సర్ రోనాల్డ్ రాస్ కనుగొన్న ఆగస్టు 20వ తారీకును పురస్కరించుకొని మస్కిటోడే ను ప్రతిఏటా నిర్వహించడం జరుగుతుందని ఎన్ సంగీత రాణి జంతు శాస్త్ర అధ్యాపకురాలు స్వాగత వచనాలు అందించారు. తదుపరి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట్ల రామకృష్ణ ప్రసంగిస్తూ పరిసరాల పరిశుభ్రత లోపించడం, నీరు నిల్వ ఉండడం వల్ల వ్యాధులు ప్రబలుతున్నాయని, వీటిని నివారించడానికి వ్యక్తిగత సామాజిక పరిశుభ్రత తో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండగలమని వివరించారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, ప్రమోద్ కుమార్,వర ప్రసాద్, వాసవి, రామచంద్రన్, సుజాత, మల్లికార్జున్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వచ్చిన వ్యవసాయాధికారి కి సన్మానం

సూర్య మేడిపల్లి



మండల కేంద్రంలో నూతనంగా బదిలీపై వచ్చిన వ్యవసాయాధికారి మహమ్మద్ షాహిద్ ఆలీ నీ మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం రోజు షాహిద్ ఆలీ నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరీ నాగరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి,బీ సీ సెల్ ప్రెసిడెంట్ మాదం వినోద్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మ్యాదరి లాజర్, కిసాన్ సెల్ ప్రెసిడెంట్ మామిడి శేఖర్ రెడ్డి,కార్యదర్శి పుప్పాల శ్రీధర్, సీనియర్ నాయకులు జిల్లా రాజు,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,కుంట నారాయణ, రాఘవ రెడ్డి,పెద్దిరెడ్డి ప్రణయ్ రెడ్డి,జలపతి రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.